


# విశ్వం వాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 148 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 19 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-



## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'

# విధానమే ప్రాతిపదిక

- పెట్టుబడుల సాకారంపై నిరంతరం దృష్టి
- ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- 15వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 22,407 మందికి ఉద్యోగావకాశాలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటివరకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరిపి ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మిగతా .. 2లో..

## అంతర్జాతీయ నౌకాదళ సమీక్షకు

# రాష్ట్రపతి హాజరు

సముద్ర సంప్రదాయాలకు దేశాల ఐక్యత ప్రతిబింబం
ప్రపంచ శాంతి, అభివృద్ధికి సముద్రాల పాత్రపై విశ్వాసం
నౌకాదళాల సమిష్టి కృషితో సుసంపన్న భవిష్యత్తు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష కార్యక్రమాన్ని వీక్షించారు. వివిధ దేశాల నౌకాదళాలు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం సముద్ర భద్రతా రంగంలో దేశాల మధ్య ఉన్న సహకారాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష అనేది దేశాల మధ్య ఐక్యత, విశ్వాసం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సముద్ర సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ప్రపంచ దేశాలు కలిసి పనిచేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ వేదిక మిగతా .. 2లో..

## దుస్తులను లాగడమూ

# అత్యాచార యత్నమే

### సుప్రీంకోర్టు



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళ దుస్తులను పట్టుకొని లాగటం, వక్షోజాలను తాకడం అత్యాచారం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరిపింది.

**అసలేం జరిగిందంటే..?**

2021 నవంబరులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి మిగతా .. 2లో..

## ఫ్లైట్ టికెట్టూ నాదే..

# మ్యాచ్ టికెట్టూ నాదే..

### మంత్రి నారా లోకేష్ కౌంటర్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు మిగతా .. 2లో..



# నంద్యాలలో ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర

ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని గ్రామస్థుల డిమాండ్
నంద్యాల జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో ఆవేదన - కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు



**నంద్యాల, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ గ్రామ జి చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పరిరక్షణ యాత్ర నేడు నం ద్యాల జిల్లాలో కొనసాగింది. ఈ యాత్రలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. గోస్పాడు మండలం కానాలపల్లె గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్థులు తమ సమస్యలను వెల్లడిం చారు. గ్రామస్థులు మాట్లాడుతూ గాంధీ గారి పేరుతో అమలవుతున్న ఉపాధి హామీ చట్టం వల్ల గతంలో సంవత్సరానికి వంద రోజులపాటు పని మిగతా .. 2లో..

## రఫేల్‌లో 50% దేశీయ తయారీ

# పరికరాలు ఉండాలి

### రాజ్‌నాథ్ సింగ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** త్రివిధ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచే దిశగా ఫ్రాన్స్‌తో రఫేల్ యుద్ధ విమానాల డీల్‌ను భారత్ కుదుర్చుకోనుంది. ఈ నేపథ్యంలో రక్షణమంత్రుల స్థాయి సమావేశంలో భారత్‌లో పరికరాల తయారీకే రాజ్‌నాథ్ సింగ్ మిగతా .. 2లో..

## అందుకే కొన్నిచోట్ల

# హిందీపై వ్యతిరేకత..

### కేరళ గవర్నర్




**విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా దక్షిణాదిలో హిందీపై వ్యతిరేకత అనేది.. ఆ భాషలో ఉర్దూ, పర్షియన్ పదాలు ఉండటం వల్లే కావొచ్చని కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అన్నారు. సంస్కృతం ఆధారిత పద జాలాన్ని వినియోగించడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపొచ్చని తెలిపారు. కేరళలోని తిరువనంతపురంలో మిగతా .. 2లో..

## రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు-2026కు

# శాసనసభ ఆమోదం

18 ఏళ్లు నిండిన యువతకు ఏడాదికి నాలుగు సార్లు ఓటు హక్కు నమోదుకు అవకాశం
కేంద్ర చట్టంతో అనుసంధానం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి కందుల దుర్గేష్
ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు లోకం నాగ మాధవి, ఎస్.ఈశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి
ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని సూచన

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో నేడు'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు - 2026' కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశ పెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మిగతా .. 2లో..



## జాతీయ భద్రతకు రాహుల్ గాంధీ

# ప్రమాదకరం : రిజిజు



**విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌కు భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని అన్నారు. విదేశీ పర్యటనల సమయంలో ఆయన మిగతా .. 2లో..

## పర్యాటక రంగానికి

# విస్తృత ప్రచారం కల్పించండి

సచివాలయంలో పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ
రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన మిగతా .. 2లో..

## హిమంత బిశ్వశర్మ

# 'అస్సాం జిన్నా'

### గౌరవ్ గొగొయ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగొయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిమంతను 'అస్సాం జిన్నా'గా ఆరోపించారు. భాజపాలో చేరేవారంతా వారి రాజకీయ జీవితంలో ప్రాధాన్యం లేనివారిగా మిగిలిపోతారంటూ విమర్శలు చేశారు. గువాహటిలో మిగతా .. 2లో..

## ఉభయ గోదావరి జిల్లాల్లో

# డ్రైనేజ్ సమస్యలు, పంట నష్టాలపై అసెంబ్లీలో చర్చ

రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రశ్నకు సమాధానం చెప్పిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ రాజోలు నియోజకవర్గంలో తీవ్రంగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై ప్రశ్నించారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత మరియు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాల్లో పంటలు మునిగిపోయి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ప్రభావిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, సముద్ర మట్టం పెరుగుదల, భూమి కుంగిపోవడం మరియు డ్రైనేజ్ నీటిలో ఉప్పు శాతం పెరగడం వంటి కారణాల వల్ల సుమారు లక్ష ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు మిగతా .. 2లో..



## నూజివీడు నియోజకవర్గ ప్రగతిపై

# మంత్రి పార్థసారథి వరుస సమీక్షలు

- బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల పరిస్థితులపై మంత్రి ప్రత్యేక ఆరా
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై మంత్రి సారథి సీరియస్
- నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిస్థితులపై మంత్రి సుదీర్ఘ సమీక్ష
- మందుల పంపిణీ, మౌలిక వసతులు, పారిశుధ్యం అంశాలపై మంత్రి స్పెషల్ ఫోకస్
- ప్రజలకు వైద్యం విషయంలో ఇబ్బంది వస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆసుపత్రి సిబ్బందికి వార్నింగ్
- మంత్రి ఆకస్మిక సమీక్షలతో ఉలిక్కిపడుతున్న ఇతర శాఖల అధికారులు




**నూజివీడు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారు నూజివీడు నియోజకవర్గ ప్రగతిపై ఫోకస్ పెంచారు. అన్ని శాఖలపై మంత్రి వరుస సమీక్షలతో బిజీబిజీగా గడుపుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు మంత్రి సారథి మిగతా .. 2లో..

## భారత్ సాయం

# మాకు అత్యంత కీలకం

### ఐరాస చీఫ్ గుటెరెస్ స్పష్టీకరణ



**ఐరాస, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ సమాజ అభ్యున్నతి కోసం శాశ్వత ప్రాతిపదికన భారత్ అందిస్తున్న సాయం తమకెంతో కీలకమని ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఇప్పుడు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్రను పోషించే అత్యంత సానుకూల ధోరణి నడుస్తోందని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక

మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన 27 ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.29,021 కోట్ల విలువైన ప్రాజెక్టులకు 15 వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలియచేసింది. వీటి ద్వారా 22,407 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టులు వరుసగా ఏర్పాటు కావాల్సి ఉందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.భూ కేటాయింపులు జరిపినప్పటికీ నిర్ణీత కాల వ్యవధిలో పనులు ప్రారంభించని సంస్థలతో సంప్రదింపులు జరపాలని, నిర్మాణానికి ముందుకు రాకుంటే భూములు వెనక్కి తీసుకునేందుకు వెనకాడవద్దని చెప్పారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి పెట్టి..అవసరమైతే అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రతీ ఒప్పందమూ వేగంగా సాకారం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా ఎన్నారైలను ఆహ్వానించాలని అధికారులను సీఎం నిర్దేశించారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులు మరిన్ని వచ్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే సొంత భూముల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**ఐకానిక్‌గా విశాఖలో 'భారత్ మండపం'**

విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హర్సిలీ హిల్స్ వంటి క్లస్టర్లు ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయా క్లస్టర్లలో షాపింగ్ మాల్స్, హోటల్స్ వంటివి వస్తే పర్యాటకుల్ని మరింతగా ఆకట్టుకోవచ్చని చెప్పారు. విశాఖలో భారత్ మండపం వస్తోందని అది ఐకానిక్‌గా నిలిచేలా చూడాలన్నారు. దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా నిలవాలన్నారు. అలాగే ప్రతీ జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ, ఏలూరు లాంటి ప్రాంతాలు సహా రాష్ట్రంలో మరిన్ని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. 50 వేల రూములు లక్ష్యం కావాలన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి మెగా ఈవెంట్లు కూడా జరగాల్సి ఉందన్నారు. స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ ఎకో సిస్టం లాంటివి రాష్ట్రంలో నెలకొనాలన్నారు. హెల్త్ టూరిజం కూడా గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై ఏపీలోని ఆహార రంగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, హాస్పటాలిటీలో డీమ్డ్ యూనివర్సిటీ వంటి వాటిని ప్రమోట్ చేయాలని సీఎం చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ విప్లవాత్మకమైన మార్పులు అందిపుచ్చుకోవాలన్నారు. ఆక్వా కల్చర్‌లో వాల్యూ అడిషన్ జరిగినప్పుడే, అమెరికాకు ఎగుమతులు మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీంతో డైరీ, పౌల్ట్రీ, లైవ్ స్టాక్, మీట్ ఎగుమతులూ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిని మ్యారేజ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలన్ని సీఎం సూచించారు.

**నెలవారీ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష**

ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేస్తానని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన ప్రాజెక్టులతో పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందం జరిగిన ప్రాజెక్టుల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. కార్యకలాపాలు ప్రారంభించే తేదిని కూడా స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఇప్పటివరకు యువతకు లభించిన ఉద్యోగాల వివరాలు నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించాలని సూచించారు. ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలిసేలా రియల్ టైమ్‌లో అప్డేట్ చేయాలన్నారు. త్వరలో వేర్ హౌసింగ్ పాలసీని కూడా తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. విశాఖ, విజయవాడ తిరుపతి నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఇప్పటివరకు 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 8,58,082 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# దుస్తులను లాగడమూ అత్యాచార యత్నమే

చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో అమ్మాయిని అసభ్యంగా తాకుతూ కల్వర్టు కిందకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడినుంచి పరారయ్యారు. ఈ కేసుపై గతేడాది అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పు వివాదాస్పదమైంది. మహిళ వక్షోజాలను తాకడం, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన అత్యాచారం కిందకు రాదంటూ కేసును కొట్టివేశారు. ఇలాంటి తీర్పుతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని అభ్యర్థనలు వచ్చాయి. ఆ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని గత విచారణలో విచారం వ్యక్తంచేసింది. ఆ జడ్జి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది. నిందితుల చర్యలు అత్యాచారం కిందకే వస్తాయని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు వ్యాఖ్యలతో ఏకీభవించలేమని పేర్కొంది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసింది.

# అంతర్జాతీయ నౌకాదళ సమీక్షకు రాష్ట్రపతి హాజరు

సముద్ర సంబంధిత భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. సముద్రాలు ప్రపంచ అభివృద్ధికి, వాణిజ్యానికి కీలక మార్గాలుగా ఉన్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. సముద్రాల ద్వారా దేశాల మధ్య స్నేహ సంబంధాలు, ఆర్థిక పురోగతి, శాంతి స్థిరత్వం సాధ్యమవుతాయని వివరించారు. ఈ సమీక్షలో పాల్గొన్న అన్ని దేశాల నౌకాదళాలు సమిష్టిగా సముద్రాలను అభివృద్ధి, సుసంపన్నత, ప్రపంచ సమాజం శ్రేయస్సుకు ద్వారాలుగా నిలబెట్టేందుకు కృషి చేస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారత నౌకాదళాధికారులు, విదేశీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సముద్ర భద్రతా రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ సమీక్ష కీలక వేదికగా నిలిచింది.

# అందుకే కొన్నిచోట్ల హిందీపై వ్యతిరేకత..

నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. "భాషపైన వ్యతిరేకత కంటే అందులోని పదజాలానికి సంబంధించిన అడ్డంకులే హిందీ మాట్లాడకపోవడానికి ఎక్కువగా కారణమవుతున్నాయి. ప్రస్తుతం హిందీలో ఉపయోగిస్తున్న అనేక పదాలు ఉర్దూ, పర్షియన్ నుంచి తీసుకున్నవే. దీంతో దక్షిణాది భాషలు మాట్లాడేవారికి హిందీ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయేమో! హిందీలో మాట్లాడేటప్పుడు సంస్కృతం నుంచి పుట్టిన పదాలను ఎక్కువగా వాడితే.. దక్షిణాదిలోని చాలామంది అర్థం చేసుకోగలరు" అని గవర్నర్ అర్లేకర్ అన్నారు. "సంస్కృతంతో ముడిపడి అనేక భారతీయ భాషల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. అవి భాషాపరమైన అంతరాలను తగ్గించేందుకు దోహదపడతాయి. భాషల మధ్య వ్యత్యాసాలను ఎత్తిచూపే బదులు వాటి మధ్య సంబంధాలను గుర్తించడం, పరస్పర అవగాహనను పెంపొందించడంపై భాషాపండితులు, పరిశోధకులు దృష్టి సారించాలి. సమ్మిళిత, ఐకమత్య దేశాన్ని నిర్మించేందుకు ఒకరి భాషను మరొకరు అర్థం చేసుకోవడం చాలా అవసరం" అని తెలిపారు.

# మ్యాచ్ టికెట్టూ నాదే..

చేస్తినా జగన్?" అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు.

**బొత్స పట్టుకోల్పోయారు :** శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేష్‌అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# నంద్యాలలో ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర

లభించేదని గుర్తుచేశారు. అప్పటి పాలనలో చేతినిండా ఉపాధి దొరికేదని ఒక రైతు వివరించారు. అయితే ప్రస్తుతం పని దొరికే రోజులు గణనీయంగా తగ్గిపోయాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన మరొకరు చేసిన పనికి వేతనాలు సకాలంలో అందడం లేదని తెలిపారు. ఉపాధి హామీపై ఆధారపడిన పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మళ్లీ వంద రోజుల పనికి హామీ ఉంటుందని కొందరు గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా నిధులను మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పేదల జీవనాధారమని, దాన్ని కొనసాగించేందుకు పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# పరికరాలు ఉండాలి

అధిక ప్రాధాన్యం ఇచ్చారు. రఫేల్ ఫైటర్ జెట్‌లో 50 శాతం దేశీయ తయారీ పరికరాలు ఉండేలా చూడాలని ఫ్రాన్స్‌ను కోరారు. ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలో కో డిజైన్, కో డెవలప్‌మెంట్, కో ప్రొడక్షన్ వంటి అంశాలు చేర్చినట్లు తెలుస్తోంది. రూ.3.25 లక్షల కోట్ల అంచనాతో 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బెంగళూరులో రక్షణ మంత్రుల స్థాయి వార్షిక సమావేశం జరిగింది. భారత్‌లో తయారీ గురించి రాజ్‌నాథ్ సింగ్ చర్చించారు. ఈ డీల్‌లో ఎక్కువగా మేక్‌ఇన్ ఇండియా పరికరాలు ఉండాలని, భారతీయ కంపెనీలకు సాంకేతికత బదిలీ వంటి అంశాలపై మాట్లాడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తదుపరి తరం ఫైటర్ జెట్ ఇంజిన్ తయారీ విషయంలో సాంకేతిక సహకారం కోసం చర్చించినట్లు తెలిపాయి.

# శాసనసభ ఆమోదం

అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు. బిల్లులోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటు హక్కు పొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరో ఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, మరియు అక్టోబర్ 1) ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర చట్టం ఇప్పటికే ఈ నాలుగు తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు – 2026 ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# జాతీయ భద్రతకు రాహుల్ గాంధీ ప్రమాదకరం

వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ వంటి వ్యక్తులతో రాహుల్ సమావేశమవుతున్నారని ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమన్నారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవడంపై రిజిజు మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు తరచూ అంతరాయం కలిగిస్తారన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్ ఈ విధంగా ప్రతిసారీ సభకు అంతరాయం కలిగించడం వల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకున్న ఇతర చిన్న పార్టీల నేతలకు అవకాశం ఉండట్లేదన్నారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని.. జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని భాజపా పార్లమెంటు సభ్యుడు నిషికాంత్ దూబే ఆరోపిస్తూ.. ఫిబ్రవరి 12న లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకుగాను రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని.. ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# విస్తృత ప్రచారం కల్పించండి

అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షించారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్ కు వివరించారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే 'ఐటీబీ బెర్లిన్' సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గత ఏడాది బెర్లిన్ సదస్సులో లభించిన అద్భుత స్పందనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమాలపై కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగా'కర్టెన్ రైజర్స్'ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఇటీవల జరిగిన ఉత్సవాలను బాగా నిర్వహించినందుకు ఏపీటీఏ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో & ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్థిక శాఖ ఎస్ వో లక్ష్మీ, ఏపీటీఏ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యలు, పంట నష్టాలపై అసెంబ్లీలో చర్చ

దెబ్బతిన్నాయని, వేలాది కొబ్బరి చెట్లు ఎండిపోయి పాడైపోయాయని పేర్కొన్నారు. టెక్నికల్ కమిటీ నివేదికల ఆధారంగా ఈ సమస్యను ప్రకృతి విపత్తుగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లైడార్ సర్వే కూడా జరుగుతోందని తెలిపారు. దీనికి సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ, ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని అంగీకరించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా డ్రైనేజ్ అభివృద్ధికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రాజెక్ట్ రూపంలో తీసుకుని సర్వే చేయడానికి రూ.17 కోట్లు విడుదల చేశామని, సర్వే పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బ్యాంకుల సహకారంతో సమగ్ర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కొబ్బరి తోటల నష్టంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, నిపుణుల బృందంతో పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మల్కీపురం, మామిడికుదురు మండలాల పరిధిలోని కేసనపల్లి, శంకరగుప్తం తదితర గ్రామాల్లో పెద్దఎత్తున కొబ్బరి చెట్లు ఎండిపోయినట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. దాదాపు ఒక లక్ష కొబ్బరి చెట్లు పాడైపోయిన నేపథ్యంలో, ప్రతి చెట్టుకు రూ.1,000 చొప్పున మొత్తం రూ.10 కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్యానవన శాఖ ప్రతిపాదనలు సమర్పించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. దీర్ఘకాలిక పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం "శంకరగుప్తం మేజర్ డ్రైన్ ఆధునీకరణ" పనులకు రూ.20.77 కోట్లు మంజూరు చేసిందని, ఉప ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అదనంగా, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు ద్వారా R&R పథకం కింద హెక్టారుకు రూ.32,500లు, అలాగే పాత మొక్కలు తొలగించడానికి కొత్త మొక్కలు వేయడానికి ప్రతిపాదనలు తయారుచేస్తున్నాము. విబి–జి–రామ్–జి (ఉపాధి హామీపథకం) పథకం ద్వారా, ఉద్యానవన (కొబ్బరి) తోటలు పథకంలో బాగంగా పాతవి తొలగించి కొత్తవి నాటటం కోసం, ఎకరాకు గరిష్టంగా రూ.99,181 వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రైతులకు ఏ పథకం ద్వారా అధిక ప్రయోజనం కలుగుతుందో దానిని అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# మంత్రి పార్థసారథి వరుస సమీక్షలు

సీరియస్ వార్నింగులే ఇస్తున్నారు. తీరు మార్చుకోకపోతే వేటు తప్పదని నిర్మొహమాటంగా ముఖం మీదే చెప్పేస్తున్నారు. తాజాగా ఈరోజు మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఎస్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ మరియు నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి, నియోజకవర్గంలోని పీహెచ్‌సీలపై మంత్రి ఆకస్మిక రివ్యూ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తిని ప్రామాణికంగా తీసుకుంటూ పనిచేస్తోందని ఈ విషయాన్ని అధికారులు గ్రహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదన్నారు.

**గిరిజన విద్యార్థులంటే అంత నిర్లక్ష్యమేంటి?**

నూజివీడులోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం, బోధనకు సంబంధించిన అంశాలపై హాస్టల్ వార్డెన్ ను మంత్రి ఆరా తీశారు. కొన్ని ముఖ్యమైన విషయాలపై సంబంధిత వార్డెన్ మంత్రి ప్రశ్నించడంతో సదరు వార్డెన్ సమాధానాలు చెప్పలేక నీళ్ళు నమలాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ లో గిరిజన విద్యార్థుల సంఖ్య తగ్గడం ఏంటి? మీరు నిజంగా చిత్తశుద్ధితో పనిచేస్తే విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరగదు? మీరు ఉద్యోగాలు చేస్తున్నారా, ఆడుకుంటున్నారా? మీరు సరిగ్గా పనిచేస్తే హాస్టల్ వైపు గిరిజన విద్యార్థులు తప్పకుండా వస్తారు....అంటూ వార్డెన్ నిర్లక్ష్యం పై మంత్రి నిప్పులు చెరిగారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి ఫోన్ చేసి వార్డెన్ నిర్వాకాన్ని వివరించారు. తక్షణమే నూజివీడు నియోజకవర్గంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్ల పరిస్థితులపై దృష్టి పెట్టాలని జిల్లా అధికారిని ఆదేశించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఎవ్వరినీ వదిలిపెట్టే పరిస్థితి ఉండదని వార్నింగ్ ఇచ్చారు.

**బీసీ హాస్టళ్లపై అసంతృప్తి ఎందుకు పెరుగుతుంది?**

నూజివీడు నియోజకవర్గంలోని బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణ, భోజనం, వసతులు, బోధనకు సంబంధించిన అంశాల్లో ప్రజల్లో సంతృప్తి శాతం ఎందుకు తగ్గుతుందో సమాధానం చెప్పాలని మంత్రి సంబంధిత హాస్టళ్లకు సంబంధించిన వార్డెన్లను నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లు ఎవరినైనా సరే తక్షనమే సస్పెండ్ చేయాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని మంత్రి ఆదేశించారు. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో అసలు ఏం జరుగుతుందో కనుక్కొని, అక్కడి పరిస్థితులను పరిశీలించి, చక్క దిద్దాల్సిన అంశాలను తన దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. బీసీ విద్యార్థులను భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లేలా వార్డెన్లు, అధికారులు వ్యవహరించాలే తప్ప.....ఇలా అసంతృప్తికి గురిచేస్తే సహించే పరిస్థితులు ఉండవని మంత్రి తీవ్రంగా హెచ్చరించారు. ఏవైనా అవసరాలుంటే స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకుంటూ వెళ్లాలని, వారి సహాయసహకారాలు కూడా తీసుకుని విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**నూజివీడు ఏరియా ఆసుపత్రిపై ప్రజల్లో సంతృప్తి పెరగాల్సిందే.....లేదంటే కఠిన చర్యలు తప్పవు**

నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విషయంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి ఎట్టిపరిస్థితుల్లో పెరగాల్సిందేనని ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులకు మంత్రి పార్థసారథి హుకుం జారీ చేశారు. ఆసుపత్రి నిర్వహణ, పారిశుధ్యం, మౌలిక వసతులు, మందుల పంపిణీ, రోగుల పట్ల వైద్యుల ప్రవర్తన తీరు, వైద్యం చేసే విధానాల్లో మార్పు రాకపోతే....సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. పేద ప్రజలు వైద్యం కోసం వస్తే...వారికి అవసరమైన రీతిలో వైద్యం అందించడం, అవసరమైన మందులు ఇవ్వడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలు తీసుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో చెప్పాలని సూపరింటెండెంట్ ను మంత్రి నిలదీశారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఏమైనా అవసరమైతే చెప్పాలని, సంబంధిత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వైద్యశాలల్లో కూడా ప్రజలకు మంచి వైద్యం అందాలని, పేషెంట్లను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలో ఏ ఇబ్బంది ఉన్నా ఉన్నతాధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసేలా కంప్లయింట్ బాక్సులు, ఉన్నతాధికారుల అఫీషియల్ నంబర్లు డిస్ ప్లే చేయాలని మంత్రి ఆదేశించారు. ఒకవైపు ఏపీ బడ్జెట్ సమావేశాలు, మరోవైపు సచివాలయంలోని తన కార్యాలయానికి వచ్చే ప్రజలు, వివిధ వర్గాల వారిని సమర్థించుకోవడం, మరోవైపు నియోజకవర్గ పురోగతి విషయాలను సమీక్షించుకుంటూ మంత్రి పార్థసారథి గారు బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రజాసేవలో మంత్రి పార్థసారథి గేర్ మార్చారంటూ కామెంట్లు కూడా వినిపిస్తున్నాయి.

# హిమంత బిశ్వశర్మ 'అస్సాం జిన్నా'

గొగొయ్ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర మాజీ కాంగ్రెస్ చీఫ్ భూపెన్ కుమార్ బోరా రాజీనామా పత్రంపై తీవ్ర చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన భాజపాలో చేరనున్నట్లు ప్రచారం జరిగింది. దీనిపై గొగొయ్ మాట్లాడుతూ.. కమలంలో చేరితే బోరా కూడా ప్రాధాన్యం లేని రాజకీయ నాయకుడిగా మిగిలిపోతారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోరాటం కాంగ్రెస్.. పాత కాంగ్రెస్ (పార్టీని వీడిన వారి) మధ్య ఉంటుందని వ్యాఖ్యానించారు. భాజపాలో అనేక మంది మాజీ కాంగ్రెస్ నాయకులు ఉన్నారని.. వారంతా రాష్ట్రంలో అవినీతిపరులని ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం హిమంత బిశ్వ శర్మ (ఎఱఝిఖ్ఝ దీఱంఘ ఝఖీఝ)పై తీవ్ర విమర్శలు చేశారు. బోరా కాంగ్రెస్‌ను వీడటం వల్ల.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీపై ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించారు.

# మాకు అత్యంత కీలకం

తెలిపారు. దక్షిణార్ధ గోళ దేశాల పరిధిలో తొలిసారిగా భారత్ నిర్వహిస్తున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026లో పాల్గొనేందుకు అమెరికాలోని న్యూయార్క్ నుంచి బయలుదేరే ముందు ఆయన పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఐరాస నిర్వహిస్తున్న పీస్ కీపింగ్ మిషన్లలో అత్యధికంగా 5వేల మంది భారత భద్రతా సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇందుకోసం భారత్‌కు ఐరాస సదా రుణపడి ఉంటుందని చెప్పారు. 2007లో లైబీరియాలో పీస్ కీపింగ్ మిషన్ కోసం పూర్తిగా మహిళలతో కూడిన తొలి పోలీస్ యూనిట్‌ను అందించిన ఘనత భారత్‌కే దక్కుతుందని తెలిపారు. జీ20 సదస్సును భారత్ నిర్వహించిన సమయంలోనే పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నారని గుర్తు చేశారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత**

'ఒక బాధ్యతాయుత ప్రజాస్వామిక దేశంగా, ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత అందిస్తోంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మెజారిటీ వాటాను కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యధిక వాటాను భారత ఆర్థిక వ్యవస్థే కలిగి ఉంది' అని గుటెరెస్ వ్యాఖ్యానించారు.

**భద్రతా మండలి వైఫల్యం వల్లే ఐరాసపై విమర్శలు**

'ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంక్షోభాలు, అన్యాయాలు, అసమానతలు, పేదరికం, ఆకలి పెరుగుతున్నాయి. చాలా దేశాల్లో ఉగ్రవాద భూతం వేళ్లూనుకుంటోంది.

## ఎడిటర్ వాయిస్

# కూటమిలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే.. ఎక్కడంటే..!

కూటమి పార్టీల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక్కొక్క రకంగా ఉంటున్నాయి. దీంతో నిరంతరం కూటమికి సెగ తగులుతూనే ఉంది. నిన్న మొన్నటి వరకు అనంతపురం, గుంటూరు లో జరిగిన వివాదాలకు తోడు అరవ శ్రీదర్ వ్యవహారం కూడా కూటమిలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఇప్పుడు తాజాగా మచిలీపట్నం ఎంపీ.. ఇదే పరిధిలోని గన్నవరం ఎమ్మెల్యే మధ్య వివాదం తార స్థాయికి చేరింది. తన వ్యతిరేక వర్గాన్ని ఎంపీ ప్రోత్సహిస్తున్నారన్నది ఎమ్మెల్యే వాదన. అదేం లేదు.. తాను అందరినీ సమానంగానే చూస్తున్నానని ఎంపీ చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. ఈ వివాదం పెద్దదిగానే కనిపిస్తోందని టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. గత 2024 ఎన్నికలకు ముందు వరకు ఎంపీ బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావులు వైసీపీలోనే ఉన్నారు. ఇద్దరికీ ఒకే సమస్య వచ్చింది. అదే టికెట్ వ్యవహారం.

దీంతో ఇరువురూ.. పార్టీలు మారారు. బాలశౌరి జనసేన తరపున మచిలీపట్నం నుంచి విజయం దక్కిం చుకున్నారు. యార్లగడ్డ.. టీడీపీ లో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే.. వైసీపీలో ఉన్నప్పటి నుంచి ఇరువురి మధ్య వివాదాలు ఉన్నాయని అంటారు. ఇప్పుడు కూడా అవే వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తన ఎగస్పార్టీ వర్గానికి చెందిన నాయకుడికి, ముఖ్యంగా తనను తీవ్రంగా దూషించిన నేతకు ఎంపీ పనిగట్టుకుని విమానాశ్రయ అభివృద్ధి కమిటీ బోర్డు డైరెక్టర్ పదవిని ఇప్పించారన్నది యార్లగడ్డ చేస్తున్న ఆరోపణ.

అయితే.. వివాదాలతో తనకు సంబంధం లేదని.. పొట్లూరి బసవరావుకు ఉన్న అనుభవం నేపథ్యంలోనే ఆయనను ఎంపిక చేశారని ఎంపీ వర్గం చెబుతోంది. కానీ, యార్లగడ్డ మాత్రం ఈ విషయంపై మండి పడుతున్నారు. మరోవైపు.. టీడీపీ సీనియర్ అయిన.. బసవరావుకు పదవి ఇస్తే.. ఎమ్మెల్యే ఓర్చుకోలేక పోతున్నారని.. బసవరావు వర్గం మండిపడుతోంది. మరోవైపు.. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కులో భూముల కేటాయింపు విషయంలోనూ తనకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఈ రెండు అంశాలు ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా మారిపోయాయి. మరి దీనిపై టీడీపీ-జనసేన అధినేతలు ఎలా స్పందిస్తారో చూడాలి.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

## క్రైం వాయిస్

# పేరుకే హాలీడే ట్రిప్.. సరఫరా మాత్రం హెరాయిన్..



**విశ్వం వాయిస్ న్యూస్ :** హాలీడే ట్రిప్ ముసుగులో రూ.కోట్ల విలువైన మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్న దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీలో ఈ వ్యవహారం వెలుగుచూసింది. ఢిల్లీకి చెందిన ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి ఉత్తర్‌ప్రదేశ్‌లోని బరేలీ నుంచి పెద్దమొత్తంలో హెరాయిన్‌ను తీసుకుని.. గాజియాబాద్‌తోపాటు దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు ఇటీవల సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఢిల్లీ- గాజియాబాద్- భోపురా సరిహద్దులో నిఘా ఉంచిన పోలీసులు అతడి వాహనాన్ని అడ్డుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఆరిఫ్ దంపతుల వద్ద 303 గ్రాముల హెరాయిన్ పట్టుబడింది. కారు వెనుక సీటులో బ్యాగులో దాచి ఉంచిన మరో 1,007 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బరేలీ నుంచి హెరాయిన్ తీసుకుని.. వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు నిందితులు తెలిపారు. ఈ కేసుతో సంబంధమున్న మరో వ్యక్తిని అరెస్టుచేశారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ రూ. 7.5 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. ఆరిఫ్ కరోనా సమయంలో ఉద్యోగం కోల్పోయాడని పోలీసులు తెలిపారు. నిందితుడి భార్య శిఖా అలీకి కూడా ఈ అక్రమ దందా గురించి తెలుసన్నారు. మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్లు ఎవరికీ అనుమానం రాకుండా ఫ్యామిలీ ట్రిప్ మాదిరి కలిసి ప్రయాణించేవారని వెల్లడించారు.

# బాలికపై హత్యాచారం.. చెరువులో నిందితుడు కులవర్ధన్ మృతదేహం

**మదనపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం కనసానివారిపల్లె చెరువులో యువకుడి మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడిని మదనపల్లెలో బాలికపై అత్యాచారం చేసి హతమార్చిన కేసు నిందితుడు కులవర్ధన్‌గా నిర్ధారించారు. చెరువు నుంచి మృతదేహాన్ని బయటకు తీసి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కులవర్ధన్ ఎలా చనిపోయాడన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

**ఏం జరిగిందంటే..**

స్థానికులు, బాధితులు తెలిపిన మేరకు.. మదనపల్లె పట్టణానికి చెందిన ఓ బాలిక (7) రెండో తరగతి చదువుతోంది. సోమవారం బడికి సెలవు కావడంతో ఇంటి దగ్గరే ఉంది. పనికి వెళ్లిన ఆమె తల్లి సాయంత్రం 4.30 గంటలకు ఇంటి వద్ద ఉన్న తన తండ్రికి ఫోన్ చేసి పాప గురించి అడగ్గా, చిన్నారి ఇంట్లో లేదని తెలిపారు. స్నేహితుల ఇళ్ల వద్ద ఆడుకోడానికి వెళ్లిందేమో అని మొదట భావించారు. ఎంతసేపటికీ రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే రంగంలోకి దిగి గాలింపు మొదలుపెట్టారు. స్థానికంగా వాట్సప్ గ్రూపుల్లో బాలిక ఆచూకీ తెలిస్తే చెప్పాలని పోస్టు చేశారు. బాలిక ఎదురింట్లో ఉంటున్న కులవర్ధన్ (30)కు నేర చరిత్ర ఉందని తెలియడంతో రాత్రి 1.30 గంటలకు పోలీసులు అతడి ఇంట్లో గాలించడానికి వెళ్లారు. తలుపు కొట్టినా తీయకపోవడంతో కానిస్టేబుళ్లు కిటికీలోంచి చూశారు. కులవర్ధన్ పడుకుని కనిపించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాలిక చివరిసారిగా కుల వర్ధన్‌తోనే కనిపించిందని ఆమె తాత చెప్పడంతో మంగళవారం ఉదయం 7 గంటలకు మళ్లీ అతడి ఇంటికి వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా డ్రమ్ములో చిన్నారి విగతజీవిగా ఉండటాన్ని గుర్తించారు.

# పెట్రోలు పోసి వివాహితపై హత్యాయత్నం

**మంటలు అంటుకొని నిందితుడికీ తీవ్రగాయాలు**

**నెహ్రూసెంటర్, విశ్వం వాయిస్ న్యూస్ :** తనతో పెళ్లికి నిరాకరించిందన్న కక్షతో వివాహితపై పెట్రోల్ పోసి హత్యాయత్నం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో చోటు చేసుకొంది. మహబూబాబాద్ పట్టణ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గూడూరు మండలానికి చెందిన ఓ వివాహిత తన భర్తతో ఏర్పడిన వివాదంతో కొన్నాళ్లుగా వేరుగా ఉంటూ.. జిల్లా కేంద్రంలో కూరగాయల వ్యాపారం చేస్తూ జీవించేవారు. ఈ క్రమంలో అంజయ్య అనే వ్యక్తి ఆమెతో స్నేహం ఏర్పర్చుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని వేధిస్తుండటంతో తనకు భర్తతోపాటు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారంటూ ఆమె నిరాకరించారు. అయినప్పటికీ అంజయ్య ఇబ్బందిపెడుతూనే ఉండటంతో వాటిని భరించలేక ఆమె కొన్నాళ్ల కిందట హైదరాబాద్‌కు వెళ్లారు. ఇటీవల మహబూబాబాద్‌కు తిరిగొచ్చి తన తల్లి ఇంట్లో ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న అంజయ్య.. మంగళవారం మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి తన వెంట సీసాలో తెచ్చిన పెట్రోలును ఆమెపై పోసి నిప్పంటించాడు. ఈ క్రమంలో అతనికీ మంటలు అంటుకున్నాయి. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం వైద్యశాలకు తీసుకెళ్లారు. మహిళ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విడాకులు ఇచ్చిందన్న కోపంతో..

# మాజీ భార్యను హత్య చేసి..



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** వనస్థలిపురంలో దారుణం చోటుచేసుకుంది. విడాకులు ఇచ్చిందన్న కోపంతో మాజీ భార్యను ఓ వ్యక్తి హత్య చేశాడు. వనస్థలిపురంలోని గ్రీన్‌సిటీ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న సునీతకు గతంలో మహేశ్‌తో వివాహమైంది. ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో సునీత ఏడాది క్రితమే అతడికి విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకుంది. దీంతో కోపం పెంచుకున్న మహేశ్.. ఆమె ఇంట్లోకి కత్తులు, పెట్రోల్ డబ్బాతో చొరబడి దారుణంగా హత్య చేశాడు. అనంతరం పారిపోతున్న అతడిని అపార్ట్‌మెంట్ వాసులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించి.. దర్యాప్తు చేపట్టారు. సునీత తనను మోసం చేసి రెండో వివాహం చేసుకుందన్న కారణంతో హత్య చేసినట్లు నిందితుడు మహేశ్ తెలిపినట్లు పోలీసులు చెప్పారు.

# పెట్రోల్ పోసి నిప్పంటించుకున్న ఘటన.. వ్యక్తి మృతి

**వరంగల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తనతో పెళ్లికి నిరాకరించిందన్న కక్షతో వివాహితపై పెట్రోల్ పోసి ఆపై నిప్పటించుకున్న ఘటనలో వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన వరంగల్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ఓ వివాహిత తన భర్తతో ఏర్పడిన వివాదంతో కొన్నాళ్లుగా వేరుగా ఉంటూ.. జిల్లా కేంద్రంలో కూరగాయల వ్యాపారం చేస్తూ జీవించేవారు. ఈ క్రమంలో అంజయ్య ఆమెతో స్నేహం ఏర్పర్చుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని వేధిస్తుండటంతో తనకు భర్తతోపాటు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారంటూ ఆమె నిరాకరించారు. అయినప్పటికీ అంజయ్య ఇబ్బందిపెడుతూనే ఉండటంతో వాటిని భరించలేక ఆమె కొన్నాళ్ల కిందట హైదరాబాద్‌కు వెళ్లారు. ఇటీవల మహబూబాబాద్‌కు తిరిగొచ్చి తన తల్లి ఇంట్లో ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న అంజయ్య.. మంగళవారం మహిళ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి తన వెంట సీసాలో తెచ్చిన పెట్రోలును ఆమెపై పోసి నిప్పంటించాడు. ఈ క్రమంలో అతనికీ మంటలు అంటుకున్నాయి. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ అంజయ్య బుధవారం మృతిచెందాడు.

# కులవర్ధన్‌ను రక్షక్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడు : ఎస్పీ



**మదనపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ చెప్పారు. నిందితుడిని మంగళవారం తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడన్నారు. మదనపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. "కులవర్ధన్‌ను రక్షక్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడు. ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా కనసానివారిపల్లె చెరువులో బుధవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. దీనిపై అతడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాం" అని ఎస్పీ ధీరజ్ తెలిపారు.

# ఆమె చేతి లడ్డూలు.. 15 దేశాలకు..

## వనిత వాయిస్



చిరు వ్యాపారాలు ప్రారంభించే వారు చాలామంది ఉంటారు. కానీ వాటిని ఇంతింతై అన్నట్లుగా అభివృద్ధి చేస్తూ దేశవిదేశాలకు విస్తరించే వారు అరుదుగా కనిపిస్తుంటారు. ముంబయికి చెందిన రిచా శర్మ ఇదే కోవకు చెందుతారు. తొలుత స్థానిక కమ్యూనిటీ కోసం చిరుతిండ్ల వ్యాపారం ప్రారంభించిన ఆమె.. ఇప్పుడు వాటిని దేశవ్యాప్తంగానే కాదు.. దాదాపు 15 దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన, రుచికరమైన లడ్డూలు, కుకీస్‌ని తయారుచేస్తూ అందరిలో ఆరోగ్య స్పృహ పెంచుతోంది. 'బిజినెస్‌లో రాణించాలంటే వ్యాపార నేపథ్యం ముఖ్యం కాదు.. మనలోని తపనకు పట్టుదల తోడవ్వాలి' అంటోన్న రిచా స్ఫూర్తి ప్రయాణమిది!

**క్యాటరింగ్‌తో మొదలుపెట్టి..!**

స్కూలుకెళ్లే పిల్లలకు వివిధ రకాల ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారుచేసి పెట్టడం చాలామంది తల్లులకు అలవాటే! ఇక వీటిని తోటి పిల్లలు రుచి చూడడం, తమకూ కావాలని అడగడంతో వాళ్ల తల్లులు ఆర్డరిచ్చి ప్రత్యేకంగా చేయించుకోవడం చూస్తుంటాం. రిచా చేతి స్నాక్స్ కూడా తొలుత ఇలాగే ఆదరణ పొందాయి. ఎంబీఏ ఫైనాన్స్ పూర్తిచేసి కొన్నేళ్ల పాటు ఉద్యోగం చేసిన ఆమె.. పెళ్లయ్యాక జాబ్ మానేసి ముంబయిలో స్థిరపడింది. ఇద్దరు పిల్లల ఆలనా పాలనలో తీరిక లేకుండా గడిపింది. అయితే వాళ్లు స్కూలుకెళ్లే సమయంలో రోజూ వివిధ రకాల ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారుచేసి పెట్టేదామె. 'నాకు వంట చేయడమంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు అమ్మ స్ఫూర్తితో వివిధ రకాల వంటకాలు తయారుచేసేదాన్ని. వంటల్లో ప్రయోగాలు చేసేదాన్ని. ఇక అమ్మనయ్యాక ఈ బాధ్యత మరింత పెరిగింది. నా పిల్లల కోసం నేను చేసి పెట్టే స్నాక్స్.. స్కూల్లో తోటి పిల్లలకు నచ్చడంతో వాళ్ల తల్లులు 'మా పిల్లల కోసం కూడా చేయచ్చుగా' అని అడిగేవారు. అలా తొలుత వాళ్ల కోసం మిల్లెట్ లడ్డూలు, కచోరీ, ఢోక్లా.. వంటివి తయారుచేసి ఇచ్చేదాన్ని. అవి వారికెంతో నచ్చేవి. ఈ క్రమంలోనే 2019లో 'రిచాస్ ప్లాటర్' పేరుతో క్యాటరింగ్ వ్యాపారం ప్రారంభించా. ఇందులో భాగంగానే ఆర్డర్లను బట్టి స్థానిక కమ్యూనిటీ కోసం రుచికరమైన స్నాక్స్ తయారుచేసి అందించేదాన్ని..' అంటూ తన బిజినెస్ తొలి రోజుల్ని గుర్తుచేసుకుంది రిచా.

**లడ్డూలు.. కుకీస్.. బైట్స్!**

అయితే తాను వ్యాపారం ప్రారంభించి ఇలా ఏడాది గడిచిందో, లేదో.. మరోవైపు దేశంలో కొవిడ్ విజృంభణ మొదలైంది. ఈ సమయంలో చాలా వ్యాపారాలు దెబ్బతిన్నాయి. అందులోనూ ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారాలపై కొవిడ్ తీవ్ర ప్రభావం చూపింది. కానీ ఈ సమయంలో తన బిజినెస్ మాత్రం అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందంటోంది రిచా. 'వినియోగదారుల ఆర్డర్‌ని బట్టి ఏ స్నాక్ అయినా మా కిచెన్‌లోనే తయారుచేసేదాన్ని. అది కూడా పూర్తి ఆరోగ్యకరమైన నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యమిచ్చేదాన్ని. ఇక ఈ స్నాక్స్ తయారీలోనూ ఆరోగ్యకరమైన ముడి పదార్థాల్నే వాడుతున్నా. అందుకే కొవిడ్ సమయంలోనూ మా వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగింది. ఆర్డర్లు పెరిగే కొద్దీ బిజినెస్‌ను మరింత విస్తరించాలన్న ఆలోచన చేశా. ఈ క్రమంలోనే నా ఫుడ్ బ్రాండ్ పేరును 'హంబుల్ ఫ్లేవర్స్'గా మార్చాను. అదనంగా మరిన్ని హెల్దీ లడ్డూల తయారీ ప్రారంభించా. ప్రస్తుతం మా వద్ద మిల్లెట్, డ్రైఫ్రూట్స్, పల్లీలు, నువ్వులు, అవిసె గింజలు.. వంటి వాటితో తయారుచేసిన లడ్డూలు, మిల్లెట్ కుకీస్, డ్రైఫ్రూట్ బైట్స్.. వంటివి లభిస్తున్నాయి. వీగన్స్ కోసం ప్రత్యేకంగా పాలు-పాల పదార్థాలు వాడకుండా లడ్డూలు తయారుచేస్తున్నా. ఇలా ఈ స్వీట్లు, కుకీస్ తయారీలో చక్కెరకు బదులు బెల్లం వాడతా. అలాగే మైదా, ఇతర ప్రిజర్వేటివ్స్ ఏవీ ఉపయోగించను.. అయినా ఇవి దాదాపు నెల రోజుల వరకు తాజాగా ఉంటాయి..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోందీ ఫుడ్ లవర్.

**విదేశీయులూ ఫిదా!**

ప్రస్తుతం వెబ్‌సైట్, సోషల్ మీడియా వేదికగా తన ఆహారోత్పత్తుల్ని విక్రయిస్తోన్న రిచా.. దేశంలోని ప్రధాన నగరాలకే కాదు.. విదేశాలకూ వీటిని ఎగుమతి చేస్తోంది. 'ప్రస్తుతం మా ఉత్పత్తుల్ని ముంబయితో పాటు కోయంబత్తూరు, బెంగళూరు, ఉత్తరప్రదేశ్, పంజాబ్.. వంటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నా. అలాగే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, సింగపూర్.. ఇలా దాదాపు 15 దేశాల నుంచి మాకు రెగ్యులర్‌గా ఆర్డర్స్ వస్తుంటాయి. ఆర్డర్‌ను బట్టే వీటిని తయారుచేసి ఇస్తున్నా. ఇక వీటి ప్యాకింగ్ కోసం ప్రత్యేకంగా ఎగ్ కార్టన్ తరహాలో బాక్సుల్ని తయారుచేయిస్తున్నా. ఎందుకంటే వీటిలో ప్యాక్ చేస్తే లడ్డూ రూపం చెక్కుచెదరకుండా ఉంటుంది..' అంటోన్న ఈ బిజినెస్ లేడీ.. ప్రస్తుతం తన వ్యాపారం ద్వారా ఏడాదికి సుమారు రూ. 24 లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. వీటిలో కొంత మొత్తాన్ని స్థానిక స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందిస్తూ తన మంచి మనసును చాటుకుంటోంది. అలాగే తన వ్యాపారం ద్వారా కొంతమంది మహిళలకూ ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారతనూ చాటుకుంటోంది. 'వ్యాపారంలో రాణించాలంటే వ్యాపార నేపథ్యమే ఉండాలని లేదు.. మనలోని తపనకు పట్టుదల తోడవ్వాలి.. అప్పుడే ఈ రంగంలో మనమేంటో నిరూపించుకోగలుగుతాం. ఈ సమాజంలో ఆరోగ్య స్పృహ పెంచడమే నా వ్యాపార ముఖ్యోద్దేశం..' అంటోన్న రిచాను.. 2023లో 'ఇన్‌స్పైరింగ్ ఇండియన్ విమెన్ - హోమ్ బిజినెస్ అవార్డు' వరించింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ


గురువారం, 19 ఫిబ్రవరి 2026

www.viswamvoice.com



## బ్రహ్మచారిగానే మిగిలిపోతారా!

# ఇక పెళ్లిళ్లు జరగవా!




### - మగపిల్లల పెళ్లిళ్లు కావడం కష్టంగా మారింది

**విశ్వం వాయిస్, ప్రత్యేక కథనం:**
మగపిల్లలే కావాలి అని మొక్కుకున్న తల్లితండ్రులు ఇప్పుడు పిల్లాడికి పెళ్లి కావట్లేదని వాపోతున్నారు. ఆడపిల్లలను కంటానికి ఇష్టపడని వారు ఇప్పుడు కోడలి కోసం కష్టపడుతున్నారు. చదువు, సంపాదన, సంస్కారం, సంప్రదాయం వంటి వాటితో పాటు ఎటువంటి దూరలవాట్లు లేని వారికే పెళ్లిళ్లు అవుతున్నాయి. మగపిల్లల తల్లితండ్రులు పిల్లాడి పెళ్లి కోసం మొక్కని దేవుడు లేడు, చెయ్యని పూజ లేదు. "మగ పిల్లాడిగా పుట్టడమే గొప్పగా భావించే రోజుల నుండి మగవారే ఎక్కువైనా సమాజంలో.. పెళ్లి చేసుకోవడానికి ఆడపిల్లలను ఎత్తుకున్నే రోజులలోకి వచ్చాం" అని ఒక తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. వయసు పెరిగిపోతున్న పెళ్లిళ్లు కాకా ఎదిగివాచిన మగపిల్లలను చూస్తూ.. పెళ్లి ఎపుడు చేస్తమా.. అశలు వీడికి పిల్ల దొరుకుందా! వీడి జాతకంలో పెళ్లి ఉందా! అని కూడా మగ పిల్లల తల్లితండ్రులు మొక్కని దేవుడు లేడు.. చెయ్యని పూజ లేదు" అని మరొక తల్లి చెప్పింది. మగ పిల్లలకి పెళ్లులు కావాలంటే మంచి చదువు, సంపాదన, సంస్కారం, సంప్రదాయం వంటి వాటితో పాటు ఎటువంటి దూరలవాట్లు లేని వారికే పెళ్లిళ్లు అవడం కష్టంగా వున్నా రోజులు ఇవి. ఈ పరిస్థితికి కారణాలు చాలా ఉన్నాయి. మగపిల్లల పెంపకంలో తేడా ఒక కారణం. ఆడపిల్లలకి ఎన్నో జాగ్రత్తలు చెప్పటం చూస్తాం, కానీ మగపిల్లలకి చెప్పవలసినది ఏమీ లేదని చాలా మంది అభిప్రాయం. కట్నం, ఆర్భాటాలు, ఖరీదైన ఏర్పాట్లు వంటి డిమాండ్లు పెరుగుతున్నాయి.

యువత పెళ్లి చేసుకోకుండా ఉండటానికి ఎక్కువగా మారుతున్న జీవనశైలి, పెళ్లి ఇష్టం లేకపోవడం వంటి కారణాలు ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారం కూడా ఉంది. మగపిల్లలకి కూడా సంస్కారం, బాధ్యతాభావం నేర్పాలి. పెళ్లి సంబంధాల విషయం లో కట్నం, ఆర్భాటాలకు చెక్ పెట్టాలి. యువతకు సరైన మార్గదర్శకం చేయాలి, పెళ్లి విషయంలో సరైన నిర్ణయం తీసుకోవడానికి సహాయం చేయాలి. కాబట్టి మగవారు ఉన్నతంగా సమాజంలో వుండే విధంగా చూసుకోవాలి.

## రేషన్ బియ్యం లారీ పట్టివేత

### రూ.10.8 లక్షల విలువైన 30 టన్నుల బియ్యం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఎస్సై జి నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తున్నారు. వాటిని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది.విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ.10.8 లక్షలు ఉంటుంది. దీనిపై ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు. కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం.ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గొడౌన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్‌కు తరలిస్తామని మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

### గొల్లవిల్లిలో వాలీబాల్ పోటీలు

## తిలకించిన ఎంపీ గంటి హరీష్ బాలయోగి






**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో నిర్వహిస్తున్న అరిగెల శ్రీ రంగయ్య వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ పోటీలను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి ప్రత్యక్షంగా వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన జట్ల క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలు యువతలో పెంపొందించడానికి ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహక కమిటీ సభ్యులను ఎంపీ గంటి హరీష్ బాలయోగి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీల నిర్వహణ ద్వారా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికితీయవచ్చని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. యువత క్రీడల వైపు మళ్లి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జిల్లాలో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రేమికులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గొల్లవిల్లి గ్రామంలో ఈ టోర్నమెంట్ పండుగ వాతావరణంలో కొనసాగుతోంది.

## జిల్లా కోర్టులో బాంబు బెదిరింపుతో కలకలం

### ఫేక్ మెయిల్‌గా గుర్తించి ఊపిరి పీల్చుకున్న కోర్టు సిబ్బంది పోలీసులు

### బాంబు బెదిరింపుల పై సమగ్ర విచారణ జరపాలి - బార్ కౌన్సిల్ నెంబరు సీనియర్ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా డీజే కోర్టులో బాంబు బెదిరింపుతో కల కలం రేపింది. ఏపీ బార్ కౌన్సిల్ నెంబరు సీనియర్ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం రాజమండ్రి జిల్లా డీజే కోర్టులో బాంబు పెట్టినట్లు,అది ఫెయిల్ అయితే మానవ బాంబులను కూడా పంపిస్తామని గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. అప్రమత్తమైన కోర్టు సిబ్బంది ఎస్పీకి సమాచారం ఇచ్చి వెంటనే మెటల్ డిటెక్టర్లు..డాగ్స్ స్క్వాడ్ తో వచ్చి కోర్టు ప్రాంగణం మొత్తం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఏ విధమైన బాంబు ఆడవాళ్లు లభించకపోవడంతో ఇది ఒక ఫేక్ మెయిల్‌గా పోలీసులు నిర్ధారించారు. జిల్లా న్యాయవాదికి వచ్చిన మెయిల్ పై సైబర్ క్రైమ్ దృష్టి పెట్టి.. ఎక్కడనుండి వచ్చింది అనే దానిపై పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనపై పలువురు న్యాయవాదులు కోర్టు సిబ్బంది మాట్లాడుతూ ఈ సంఘటనను ప్రతిష్టాత్మకం గా తీసుకొని ఆకతాయి పని అయితే వారి ఆట కట్టించాలని కోరుతున్నారు. రాత్రి వేళల్లో కోర్టు ప్రాంగణాలకు మద్యం సేవించే వ్యక్తులు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోర్టు ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటన నిజంగా జరిగిందా అనే దాని పై పారదర్శక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

## ప్రజల చెంతకే పోలీసులు...



### కోనసీమలో 'పల్లెనిద్ర' కార్యక్రమం

### జిల్లా ఎస్ పి రాహుల్ మీనా ఆదేశాలు జారీ

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పోలీసు యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం, గ్రామీణ ప్రాంతాల సమస్యలను నేరుగా తెలుసుకోవడం లక్ష్యంగా కొనసాగింది. గ్రామాల్లోని రచ్చబండల వద్ద ప్రజలతో సమావేశమైన పోలీసులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరిస్తూ డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. మితిమీరిన వేగం ప్రాణాంతకమని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పోలీసుల పట్ల నమ్మకం పెరిగిందని, సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదికగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్కిపురం ఎస్ఐ సురేష్, అమలాపురం పట్టణ ఎస్ఐలు కిషోర్ కుమార్, జోషి, ఆత్రేయపురం ఎస్ఐ శ్రీరాము తమ తమ పరిధిలోని గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సినీనటి ప్రత్యూషా, అయేషా మీరా, సుగాలి ప్రీతిల శాపం ఎవరికో!


### వీరి తల్లులు ఘోష ఎప్పుడు ఆగుతుందో.. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేడా శ్రీనివాస్ సామజిక ఆక్రందన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సినినటి ప్రత్యూష హత్య కేసులోను - అయేషా మీరా హత్య కేసులోను నేరస్తులు నేటికి శిక్షింప బడకపోవటంలో తప్పు ఎవరిది! వ్యవస్థదా! దోషిదా! ప్రత్యూషా పోస్టుమార్టమ్ నివేదికలో లోపం జరిగింది అని సుప్రీం గుర్తించింది . మరి ఆ పోస్టుమార్టమ్ నివేదికను ఇచ్చిన అధికారికి శిక్ష ఉండదా! ఉన్నత న్యాయస్థానంల్లో కేసు వీగి పోవటానికి ముందస్తుగానే సంబంధం లేని సెక్షన్స్ వేసి ముద్దాయికి ప్రత్యూషా కేసులో అధికార దుర్వినియోగం జరిగిందా! ప్రత్యేషా కేసులో హత్యాచారం జరపటానికి అవకాశం వుందా ! హత్యాచారం సెక్షన్ 376 పెట్టటానికి గల కారణం ఏమిటో! ఇన్వెస్టిగేషన్ అధికారి చేసిన కుట్రతో కూడిన తప్పు ప్రత్యూష కేసులో నేడు దోషి కఠిన శిక్ష నుండి తప్పించుకోగలిగారా! ప్రత్యూష కేసులో న్యాయం ఎవరికి జరిగింది . దోషికా ! బాధిత తల్లికా ! ఇప్పటికి రెండు దశబ్దాలు పైభడి ప్రత్యూష తల్లి - అయేషా మీరా తల్లి న్యాయం కోసం ఎదురు చూస్తూనే వున్నారు. తీర్పులు వస్తున్నాయి. బాధిత తల్లుల హృదయ ఘోషకు మాత్రం న్యాయం జరగటం లేదు. ప్రత్యూషా - అయేషా మీరా ఘటనల్లో అసలు దోషులను శిక్షించే మానవత్వ అందుకు వ్యవది పాపం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేకపోతుంది. భారతదేశంలో చట్టాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయో ! మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. ప్రత్యుషా - ఆయేషా మీరా - సుగాలి ప్రీతి లకు జరిగిన ద్రోహం కోసం వారి నియోజకవర్గాల ఎమ్మెల్యే - ఎంపి లకు సైతం తీరిక లేకపోతుంది. మన నేతలకు బ్రతికున్న వారి హక్కులు కోసం అక్కర్లేదు . చనిపోయిన వారి మరణ ఘోష కు కారణాలు అవసరం లేదు. జరుగుతున్న హింసాత్మక ఘటనలను ప్రజలు మరిచి పోయే విధంగా ఎప్పటికప్పుడు దృష్టి మళ్ళించటానికి ఎవరికీ వారికి సొంత కార్పొరేట్ మీడియా లు ఉండనే వున్నాయి. ఈ దురాగత పాలనా పరిస్తుతులకు మన మోనం, భయాలు, బలహీనతలే కారణం. బిడ్డలను కాపాడుకోలేని పరిస్థితులు నేడు ప్రజలను , తల్లిదండ్రులను , యువతను వెంటాడుతున్నాయి. మనం మనుషులమో ! ఓటర్లమో ఆలోచించు కోవాల్సిన గురుతర బాధ్యత మన ముందే వుంది. బానిసగా బ్రతికేవాడు సుఖపడొచ్చు కాని వాడి కుటుంబం మొత్తం కూడా బానిసలుగానే బ్రతకటానికి అలవాటు పడతారు. మనిషిగా బ్రతకాలనుకునే వారి కుటుంబం మాత్రం మానవత్వంతో జీవిస్తారు. బావితరాలకు ఆదర్శంగా నిలుస్తారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల వినూత్న చర్యలు

### జిల్లా వ్యాప్తంగా స్టాప్, వాష్ అండ్ గో కార్యక్రమం



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు స్టాప్, వాష్ అండ్ గో (స్టాప్, వాష్ అండ్ గో) కార్యక్రమాన్ని పోలీసు శాఖ ముమ్మరంగా అమలు చేస్తోంది. జిల్లాలో ముఖ్యంగా అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు జాతీయ, రాష్ట్ర రహదారులపై చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. డ్రైవర్లు నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు, ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్ధరాత్రి దాటిన తర్వాత హైవేలపై ప్రయాణించే లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లను పోలీసులు నిలిపివేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిద్రమత్తులో ఉన్న డ్రైవర్లను గుర్తించి, వారిని వాహనం నుంచి దింపి నీళ్లతో ముఖం కడిగించి అప్రమత్తంగా మారిన తర్వాతే ప్రయాణానికి అనుమతి ఇస్తున్నారు. అదేవిధంగా, వాహనాలు నడిపే సమయంలో తమ భద్రతతో పాటు ఇంటి వద్ద వేచి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు. కాసేపు విశ్రాంతి తీసుకోవడం లేదా ముఖం కడుక్కోవడం వంటి చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ ప్రతి ప్రాణం అమూల్యమని, నిద్రమత్తు కారణంగా జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు, డ్రైవర్లు సహకరించాలని కోరారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ చొరవతో సి.సి.రోడ్డు నిర్మాణం

### చిట్టమ్మ చెరువులో రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం - హైవే అనుసంధానంతో గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యం

### వర్షాకాల ఇబ్బందులకు చెక్ - ప్రజల్లో హర్షం - గ్రామాభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ - సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**
అమలాపురం రూరల్ మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని చిట్టమ్మ చెరువు గ్రామంలో ఎంతోకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ, పట్టుదల, అభివృద్ధి దృక్పథంతో హైవే వద్ద నూతన సిమెంట్ కాంక్రీట్ (సి.సి.) రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. చిట్టమ్మ చెరువు హైవే సమీపంలో సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మట్టి, బురద కారణంగా రాకపోకలు దాదాపు నిలిచిపోయే పరిస్థితి నెలకొనేది. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు తమ వ్యవసాయ పనులకు, మహిళలు అత్యవసర అవసరాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. అత్యవసర వైద్య సేవలు పొందడంలో కూడా సమస్యలు తలెత్తేవి. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ గ్రామాభివృద్ధి తన బాధ్యతగా భావించి, సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి నిధుల




మంజూరు సాధించారు. అనంతరం పనులను వేగవంతంగా ప్రారంభించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ సి.సి. రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేశారు. నిర్మాణ పనులు పారదర్శకంగా, సమయపాలనతో పూర్తవడం గ్రామస్థుల్లో విశ్వాసాన్ని మరింత పెంచింది. నూతనంగా నిర్మించిన ఈ సి.సి. రోడ్డు వల్ల చిట్టమ్మ చెరువు గ్రామ ప్రజలకు శాశ్వత ఉపశమనం లభించింది. హైవేకు అనుసంధానం మెరుగుపడడంతో రవాణా సౌకర్యం సులభమైంది. విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు అందరూ ఈ రహదారి ద్వారా సౌకర్యవంతంగా ప్రయాణించగలుగుతున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యను సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ తన కృషితో పరిష్కరించడం అభినందనీయం. గ్రామ అభివృద్ధికి ఆమె చూపుతున్న అంకితభావం మాకు గర్వకారణం అని తెలిపారు. సర్పంచ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ నాయకత్వంలో కామనగరువు పంచాయతీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిట్టమ్మ చెరువులో నూతన సి.సి. రోడ్డు నిర్మాణం గ్రామ ప్రగతికి నిదర్శనంగా నిలిచింది.

# 1,800 ఎకరాలకు డిజిటల్ మ్యాపింగ్ సిద్ధం చేయాలి

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్రతీరాన్ని ఆనుకుని ఉన్న సఖినేటిపల్లి, మామిడికుదురు, అల్లవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండలాల పరిధిలోని ఆరు గ్రామాలకు చెందిన సుమారు 1,800 ఎకరాల విస్తీర్ణంపై డ్రోన్ ఫ్లయింగ్ ఆధారంగా డిజిటల్ మ్యాపులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌లు, ఖనిజాల లభ్యత, భౌగోళిక సరిహద్దులు, విస్తీర్ణాల గణాంకాలను సమగ్రంగా రూపొందించి నివేదిక సమర్పించాలని సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సముద్రతీర ప్రాంత భౌగోళిక అంశాలు, మడ అడవుల విస్తీర్ణం, సముద్రపు ఆటుపోట్ల సమయంలో జలాలు ఎంత మేర

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



విస్తరిస్తున్నాయనే గణాంకాలను సేకరించాలని తెలిపారు. కోస్టల్ రీజియన్ జోన్ (సిఆర్‌జెడ్) పరిధిని గుర్తించి సంబంధిత నివేదికలు సిద్ధం చేయాలని చెప్పారు. సముద్రపు పోటు సమయంలో సమీప ప్రాంతాల్లో ఎంత మేర జలాలు వ్యాపిస్తున్నాయో ఖచ్చితమైన గణాంకాలు రూపొందించాలని ఆదేశించారు. తీరప్రాంతంలో ఇసుక త్రవ్వకాలు, త్రవ్విన ప్రాంతాలను మట్టితో నింపడం వంటి అంశాలపై జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి.అశోక్ కుమార్ సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. తీర ప్రాంతంలో రక్షణ కవచంగా ఉన్న మడ అడవుల విస్తీర్ణాన్ని గణించి నివేదిక సమర్పించాలని జిల్లా అటవీశాఖ అధికారి ఎం.వి.వి. ప్రసాద్ రావును ఆదేశించారు. అలాగే రెవెన్యూ భూముల్లో పోటు సమయంలో సముద్ర జలాల విస్తరణపై సర్వే నిర్వహించి నివేదిక అందించాలని డీఆర్వో కే.మాధవికి సూచించారు. భూ ఉపరితల భౌగోళిక డేటాను స్థానాలు, చిత్రాలతో సమగ్రంగా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే.ప్రభాకర్, లీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా

# 2026-27 రాష్ట్ర బడ్జెట్ నిలిచింది

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పునర్నిర్మాణం నుంచి రాష్ట్రాన్ని పురోభివృద్ధి దిశగా నడిపే బడ్జెట్ ఇది గోదావరి డెల్టా ఆధునికీకరణకు నిధులు కేటాయించాలి,లొల్ల లాకుల పునర్నిర్మాణం చేపట్టాలి ప్రభుత్వమే పూనుకుని పంట నమోదు తో పాటు పంటల బీమా చేయించుకునేలా అవగాహన కల్పించాలి 2026-27 రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చడమే లక్ష్యంగా, ఆరుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు.ఆయన శాసనసభలో ప్రసంగిస్తూ ఈ బడ్జెట్ ను అందరూ బాహుబలి బడ్జెట్ అని కొనియాడుతున్నారని, ఆ మాట సత్యమేనని పునరుద్ఘాటించారు. రాష్ట్ర పునర్నిర్మాణం నుంచి పురోభివృద్ధి దిశగా నడిపించే బడ్జెట్ గా ఆయన ఈ బడ్జెట్ ను అభివర్ణించారు.2014 రాష్ట్ర విభజన నష్టాలతో పాటు వైసిపి అరాచక, ఆటవిక పాలన ద్వారా సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచే విధంగా ఈనాడు రూ.3,32,205 కోట్ల బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అన్ని రంగాలకి న్యాయం చేసేలా బడ్జెట్ రూపొందించారన్నారు రాష్ట్ర విభజన కంటే ఒక్క ఛాన్స్ ప్లీజ్ అని వచ్చి రాష్ట్రాన్ని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన వైసిపి పాలనలో ఎన్నో రెట్ల నష్టం జరిగిందన్నారు. అన్ని వ్యవస్థలను కుదేలు చేస్తూ ఆర్థిక వ్యవస్థను వారు ధ్వంసం చేశారన్నారు. అటువంటి ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టడం విజనరీ లీడర్, దార్శనికుడు అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అభినందించారు. నిరంతర శ్రమ, అపారమైన అనుభవంతో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఈ విధంగా ముందుకు తీసుకువెళ్తున్నారంటే మేధావులు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. 20 నెలల కూటమి పాలనతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణతో బడ్జెట్ లోటు, రెవెన్యూలోటు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రుణాలను రీషెడ్యూల్ చేస్తూ రుణాలపై వడ్డీలు తగ్గించుకుంటూ, భవిష్యత్తు తరాలపై భారం పడకుండా ప్రజలు కోరుకున్న విధంగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా భావిస్తూ సమప్రాధాన్యతతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి భారీగా కేటాయింపులు జరిగాయన్నారు.సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ

రాష్ట్ర బడ్జెట్‌పై ప్రసంగంలో ఎమ్మెల్యే బండారు



బడ్జెట్ ప్రవేశపెట్టారని కొనియాడారు.వెనుకబడిన వర్గాల అభివృద్ధికి భారీగా కేటాయింపులు జరిగాయన్నారు. ఆయా వర్గాల అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. విద్యాభివృద్ధి అంటే భవిష్యత్తు తరాలకు ఉపయోగపడు తుందని రూ. 32,300కోట్లను విద్యపై కేటాయించడం జరిగిందన్నారు.సంక్షేమానికి రూ.91,500ల కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణాభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులకు భారీ కేటాయింపులతో ఆయా రంగాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 2019 నుంచి 2024 వరకూ చెత్తపాలన చూశామన్నారు. పాలన ఏవిధంగా చేయకూడదనే అంశం చరిత్రలో నిల్చిపోయే విధంగా వైసిపి పాలన చేసిందని, రాష్ట్రాన్ని ఆర్థికంగా ఎంత దెబ్బతియ్యవచ్చో అంతా దెబ్బతీశారన్నారు. అప్పులు తీర్చడానికి అప్పులు చేసే విధంగా కాకుండా మూలధనవ్యయాన్ని పెంచుకుంటూ రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చేవిధంగా కీలకరంగాలకు కేటాయింపులు జరగడం సంతోషమన్నారు. బంగారు బాతు లాంటి అమరావతిని వైసిపి పాడుచేసి మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. రాజధాని అభివృద్ధికి రూ.6వేల కోట్ల కేటాయింపులతో సిబిఎన్ అనే బ్రాండ్ ఇమేజ్తో అమరావతికి అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు వస్తున్నాయని, దీనితో యువతకు ఉద్యోగ, ఉపాధి ఆశలు చిగురుస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేసిన నీచచరిత్ర వైసిపీదని ఆయన విమర్శించారు. పోలవరానికి భారీ కేటాయింపులతో రాష్ట్ర వ్యవసాయరంగ ముఖచిత్రమే మారిపోతుందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం ప్రశంసనీయమన్నారు. రూ.14లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావడం, గూగుల్ వంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలను తీసుకురావడం, దేశానికి వస్తున్న ఎఫ్డీఐలలో 25శాతం ఎఫ్డీఐలు మన రాష్ట్రానికి వస్తున్నాయంటే అది రాష్ట్రానికి గర్వకారణమన్నారు. గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని 15 నెలల కాలమే ఉందని పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని, నిధులు కేటాయింపులు జరుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వ్యవసాయం అనుబంధరంగాలకు రూ.52,300కోట్లు కేటాయించడం అంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతమివ్వడమేనని ప్రశంసించారు.దేశంలోనే 10శాతం వ్యవసాయ ఉత్పత్తులు మన రాష్ట్రం నుంచే వెళ్తున్నాయన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ధాన్యం సేకరణ, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాల్లో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంటలు దెబ్బతింటున్నాయని, బీమా చేయించుకోవడంపై రైతులకు అవగాహన లేకపోవడంతో నష్టపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వమే పూనుకొని పంట నమోదు తో పాటు పంటల బీమా సైతం రైతులు చేసుకునేలాగా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలన్నారు. గోదావరి డెల్టాను ఆధునీకరించుకోవాల్సిన అవసరం ఉందని, బడ్జెట్ కేటాయింపులు జరపాలన్నారు.లొల్ల లాకులు శిథిలమవుతున్నాయని, బొబ్బర్లంక అమలాపురం స్టేట్ హైవే లొల్ల లాకుల మీదనుంచే వెళుతుందని, అవి కాని శిథిలమైతే సెంట్రల్ డెల్టా, 2 లక్షల ఎకరాలకు నీటి ఇబ్బందులు ఎదురవుతాయని, బ్రిడ్జి దెబ్బతింటే కనెక్టివిటీ కూడా దెబ్బతింటుందని, కనుక లొల్లలాకుల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. హార్టికల్చర్ హబ్ గా రాయలసీమను నిలపాలన్న ప్రభుత్వం ఆలోచన బాగుందని, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాను సైతం ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పారిశ్రామిక అభివృద్ధిని మూడు రీజన్లుగా చేపట్టి ముందుకు వెళ్లడం బాగుందన్నారు. 20నెలల కాలంలోనే ఇంత ప్రగతి సాధిస్తే రానున్న కాలంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

### విద్యార్థినులకు రూ. 24 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు

# అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**బాలికల విద్యాభివృద్ధికి అండగా నీలిమ ఐస్ క్రీమ్స్ అధినేత పితాని**

**ప్రతిభకు ప్రోత్సాహం.. బాలికల చదువుతోనే సమాజ భవిష్యత్తు**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాలికల విద్యతోనే ఈ దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, విద్యాభివృద్ధికి సమాజం నుంచి మరింత ప్రోత్సాహం అవసరమని, చదువుతోనే జీవితంలో సమస్తం సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో నిర్వహించిన విద్యార్థినుల ప్రోత్సాహక నగదు బహుమతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రామచంద్రపురం టౌన్‌లో గత ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వత్తుమిల్లి దీప్తి ప్రణవికి రూ.20 వేలు ప్రోత్సాహక నగదు, అలాగే ఆర్.పూజిత, పి.రోషిని, ఎం.దుర్గా హర్షిత, పి.చరిష్మా కోమలి విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.1,000/- చొప్పున నగదు బహుమతులు అందజేసిన నీలిమ ఐస్ క్రీమ్స్ అధినేత పితాని సుబ్రహ్మణ్యశ్రీ సేవలు అభినందనీయమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మంత్రి వాసంశెట్టి సుభాష్ కూడా 127 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నారని గుర్తు చేశారు. మహిళా సాధికారత దిశగా రామచంద్రపురం నియోజవర్గాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పితాని సుబ్రహ్మణ్యశ్రీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు అందజేస్తూ వస్తున్నామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో బాలికల విద్యకు మరింత ఊతం లభిస్తోందన్నారు. విద్యార్థినులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. హై స్కూల్ హెచ్‌ఎం కేకేఎల్ కుమారి, ఇన్‌చార్జి హెచ్‌ఎం అప్పారావు, కూటమి పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీశంకర్, కవల నానాజీ, వాసంశెట్టి బాల, కోటిపల్లి శివాజీ, నీలం శివశంకర్, గుబ్బల యేసురాజు, రెడ్డి సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ప్రతిభకు గుర్తింపు ఇవ్వడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

### ఆయుర్వేద గోడౌన్ చోరీ కేసు నిందితుడికి

# ఏడాది కఠిన కారాగార శిక్ష

**సీఐ విద్యాసాగర్, ఎస్ఐ నరేష్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చింతలూరులోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదం గోడౌన్‌లో జరిగిన చోరీ కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. 2022 జనవరి 12 అర్ధరాత్రి సమయంలో గోడౌన్‌లోకి చొరబడిన సంగడి శ్రీనివాస్ విలువైన ఆయుర్వేద వస్తువులను అపహరించినట్లు నిర్ధారణ కావడంతో, ఆలమూరు జె.ఎఫ్.సి.ఎం కోర్టు న్యాయమూర్తి ఐ. ప్రవీణ్ కుమార్ నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో అప్పటి ఆలమూరు ఎస్.ఐ. ఎస్. శివప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో గోడౌన్ నుండి 10 కిలోల లవంగాలు,15 కిలోల కొబ్బరి నూనె,250 కిలోల పంచదార,15 కిలోల నువ్వుల నూనె,12 కిలోల జీలకర్ర దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు.ప్రభుత్వ తరపున ఏ.పి.పి శ్రీరాములు వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ కె. దుర్గా ఈశ్వర్ కీలకంగా సహకరించారు. కేసును సమర్ధవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అధికారులను ఆలమూరు ఎస్.ఐ. జి. నరేష్ మరియు రావులపాలెం రూరల్ సి.ఐ. విద్యాసాగర్ అభినందించారు.

# ఈ నెల 22న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూల కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధిభవన్లో నిర్వహించే 36 వ జాబ్ మేళాలో భాగంగా ఈనెల 22వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించ బడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటర్వ్యూలో 18 నుంచి 27 సంవత్సరాల లోపు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ , ఐటిఐ, డిప్లమా చదివిన అభ్యర్థులకు 16 నుండి 18 వేల జీతంతో షిఫ్ట్ టైంలో భోజన, రవాణా సదుపాయం కల్పించే విధంగా చెన్నై మరియు బెంగళూరులో పనిచేసే విధంగా టెనెకో, యాన్ మార్,యాంబర్, మీతోసి బీసీ ఎలక్ట్రిక్ కంపెనీలలో ప్రొడక్షన్ విభాగం నందు ఉద్యోగముల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి. మరిన్ని వివరాలకు 9515481671 ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం వెల్లడించారు.

# ఏపీఎస్ఆర్టీసీ 12వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ శిక్షణార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలాపురం డిపోలో నిర్వహించబడుతున్న హెవీ డ్రైవింగ్ శిక్షణా పాఠశాలలో 12వ బ్యాచ్‌కు చెందిన 16 మంది శిక్షణార్థులు 32 రోజుల పాటు సిద్ధాంత, ప్రాయోగిక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం అమలాపురం డిపోలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజారవాణాధికారి ఎం. శ్రీనివాసరావు (డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా) శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పొందిన అభ్యర్థులు భవిష్యత్తులో సురక్షితంగా, నైపుణ్యంతో వాహనాలను నడిపి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. రామచంద్రాపురం డిపో మేనేజర్ పి.భాస్కర్‌రావు మాట్లాడుతూ ఆర్టీసీ శిక్షణా కళాశాలలో డ్రైవర్లకు కేవలం ప్రాక్టికల్ డ్రైవింగ్ మాత్రమే కాకుండా వాహనాల మెయింటెనెన్స్, భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నైపుణ్యంతో కూడిన హెవీ వాహన డ్రైవర్లు తయారవుతున్నారని చెప్పారు. అమలాపురం డిపో మేనేజర్ డి.ఎల్.ఎన్. శర్మ మాట్లాడుతూ, త్వరలోనే 13వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ మహ్మద్ రజాక్ (ఫోన్: 7382909588) ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) జి.ఆర్.ఎల్. దేవి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ప్రతిమా కుమారి, ఓ.పి.ఆర్.ఎస్. వరహాలబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేరూరు వైజంక్షను భద్రతా ఏర్పాట్లు కల్పించండి

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పేరూరు వైజంక్షను భద్రతా ఏర్పాట్లు కల్పించాలని, ట్రాఫిక్కు రద్దీ సమయాలలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ని నియమించాలని కోకోఫెడ్ ప్రతినిధులు బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకి కోకోఫెడ్ చైర్మన్ అరిగెల బలరామ మూర్తి ఆధ్వర్యంలో కలిసి వివిధ సమస్యలపై చర్చించుట జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి రాహుల్ మీనాకి



వినతి పత్రం సమర్పించారు. పేరూరు వైజంక్షను వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు లేని కారణంగా ఏక్సిడెంట్లు జరగడం, ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నందున రద్దీ సమయాలలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి నియంత్రణ చేసేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం ద్వారా తెలిపారు. ఏ చిన్న కార్యక్రమం జరిగినా డీజే సౌండ్స్ తో విపరీతమైన శబ్దకాలుష్యం పెంచి పబ్లిక్ అంతరాయం కలిగించడమే కాకుండా విపరీతమైనధ్వని కారణంగా ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు జరిగాయని ఎస్పీకి వివరించారు. యువత ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చి, సెల్ ఫోను మాట్లాడుతూ బండి నడపడం, ప్రమాదాలకు కారణం కావడం జరుగుతుందని, కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాహుల్ మీనాకి కోకో ఫెడ్ సభ్యులు వివరించి వినతిపత్రం అందించడం జరిగింది. ఎస్పీ రాహుల్ మీనాసానుకూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసినవారిలో డిసిపీసీ మెంబరు బీ.వీ.వీ.సత్యనారాయణ, అద్దంకి అమరేశ్వర రావు, నేలపూడి నాగభూషణం, తరిట్ల రాజేష్, అరిగెల చిన్ని, బొరుసు బుజ్జి తదితరులు కలవడం జరిగింది.

# అన్ని రంగాలలో కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేస్తుంది

**కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ సమర్థతను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేశ్ అధ్యక్షతన బుధవారం కొత్తపేటలో జరిగింది.ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ 20 నెలలు కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల ముందుకు తీసివెళ్ళాలని కోరారు. కొత్తపేట మండలంలో కోట్లాది రూపాయలు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు, వెల్నెస్ సెంటర్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రామాలయాలు నిర్మాణాలు, డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ నేతలు సమావేశంలో పార్టీ శ్రేణులను కోరారు రాష్ట్రంలో విద్యార్థులకు ఉన్నత విద్యాశాఖ మంత్రి ఫీజు రిమెంబర్స్ మెంట్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సమావేశం తీర్మానించింది. పెన్షన్ త్వరలోనే అందించాలని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం రాష్ట్ర బడ్జెట్ జనరంజకంగా ఉంది.విభిన్న రంగాలకు కేటాయింపుల పట్ల హర్షం కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేస్తున్న కృషికి ప్రశంసలు వ్యక్తం చేస్తూ సమావేశం తీర్మానం ఆమోదించింది. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బూసి వెంకటరమణ, కార్యవర్గం చీకట్ల అబ్బు,ఇసుక పట్ల వెంకటేశ్వరరావు,సలాది లక్ష్మణరావు, బొలిశెట్టి వీర్రాజు ,గొల్లకోటి శ్రీనివాసరావు, దూనబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా బాలమందిర్ విద్యార్థినులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యా బాల మందిర్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, బ్యాంక్ కాలనీ కొత్తపేట వారు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మా విద్యా బాల మందిర్ విద్యార్థుణిలు రామోజు లీలా శంకరి ,కమ్మసత్తి శాంతి లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపేట బ్రాంచ్ మేనేజర్ రాజా సాహేబ్ గారి చేతుల మీదుగా మెమెంటో




సర్టిఫికేట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రోత్సాహక బహుమతులు వలన విద్యార్థులలో చదవాలనే ఆసక్తి పెరుగుతుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేసిన బ్యాంక్ ఉద్యోగులు,కాలనీ వాసులు పాల్గొన్నారు అని కరస్పాండెంట్ రామోజు అనురాధ తెలిపారు. పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ
జిల్లా ఎడిషన్

గురువారం, 19 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





ప్రయాణీకులూ... దొంగతనాలపై

# అప్రమత్తమవ్వండి...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణీకులు తమ ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలను తెలిపేందుకు కాకినాడ జిల్లా పోలీసులు నడుం బిగించారు. లౌడ్ స్పీకర్ మైకులు చేత బట్టి ఆర్టీసీ బస్ కాంప్లెక్సులు, బస్టాండ్లలో ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తిపూడి ఆర్టీసీ బస్టాండులో పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీహరిబాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది బుధవారం ప్రచారం చేసారు. బస్టాండ్లలో బస్సులు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికుల వద్ద నుండి జరుగు దొంగతనాలకు నివారణ చర్యల్లో భాగంగా దొంగతనాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తలను లౌడ్ స్పీకర్ మైక్ ద్వారా వినిపించారు. అలాగే అన్నవరం బస్టాండులో కూడా ప్రచారం ప్రయాణికులకు చేరేలా చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి.రాజు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్యఅప్పారావు ఆదేశాల మేరకు తాము ఈ ప్రచారాన్ని చేపట్టామని అన్నవరం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీహరిబాబు మీడియాకు వెల్లడించారు.

శంఖవరం మండలం ఉపాధి హామీ

# సామాజిక తనిఖీ నేడే

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదికను గురువారం నిర్వహించ నున్నారు. మండలంలోని 14 పంచాయతీల పరిధిలోని 33 నివాసిత ప్రాంతాల్లో 17 వ విడతగా 01.04.2024 నుండి 31.03.2025 వరకూ ఉపాధిహామీ పథకం, పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణాభివృద్ధిశాఖ రక్షిత తాగునీటి సరఫరా విభాగం, అటవీశాఖ, సామాజిక అటవీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసారు.వీటి నిజా నిజాలను ప్రజల సమక్షంలో నిగ్గు తేల్చేందుకు మండల స్థాయి సామాజిక తనిఖీకి శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి ప్రజా వేదికను నిర్వహించ నున్నారు. ఆయా అభివృద్ధి పనులకు సంబందించి ఆంధ్ర ప్రదేశ్ సామాజిక తనిఖీ, జవాబుదారీ పారదర్శక (ఆంధ్ర ప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అండ్ ట్రాన్స్పరెన్సీ - ఏపిఎస్ఎస్ఏఏటి) సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం స్వతంత్ర తనిఖీల నిర్వహణకు రంగం సిద్ధం చేసారు. జరిగిన నిధుల వ్యయం, జరిగిన పనులను సభికులకు వివరించడం తోపాటు ఆయా అంశాలపై ప్రజల నుంచి వ్యక్తమైన సహేతుకమైన అభ్యంతరాలను ఈ తనిఖీల్లో స్వీకరించి విచారిస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే స్థానిక మండల ప్రజా



పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఈ సామాజిక తనిఖీ, ఉపాధి హామీ పథకం శాఖల సిబ్బందికీ కలపి సమీక్షా, సమన్వయ, శిక్షణా సమవేశాన్ని కూడా నిర్వహించారు. సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆయా అభివృద్ధి పనులను సభికులకు చదివి వినిపిస్తామని, ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సదస్సుకు శంఖవరం మండలంలోని అందరు మండల స్థాయి అధికారులు, అందరు పంచాయితీ కార్యదర్శులు, పత్రికా విలేఖరులు, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం శ్రామికులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉపాధి పథకం అధికారి గుత్తికొండ కిషోర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

**అడిగితేనే ఆహ్వానం...!**

శంఖవరం మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ గప్ చుప్‌గా గ్రామ స్థాయి సామాజిక తనిఖీలను మీడియాకు తెలియకుం డానే వారికి నచ్చినట్టుగా, అనుకూలంగా జరిపేసుకుని ... జరిగింది. అయ్యింది... అనిపించుకున్నారు. ఇక మండల స్థాయి సామాజిక తనిఖీకీకీ కూడా మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నుంచి పాత్రికేయులకు ఏవిధమైన ఆహ్వానాలూ అందక పోవడంపై తీవ్రంగా స్పందించిన కొందరు పాత్రికేయులు పరిషత్తు కార్యాలయానికి బుధవారం ఉదయం వెళ్లి పథకం బాధ్యులైన మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి గుత్తికొండ కిశోర్, ఉపాధి పథకం సహాయ అధికారి ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావును నిలదీయగా ఎట్టకేలకు మధ్యాహ్నం 1.10 గంటలకు సామాజిక మాధ్యమ సమూహంలో ఓ ఆహ్వాన సమాచారాన్ని బట్వాడా చేసారు.

బొలెరో వాహనం ఢీకొని

# కాలుని కోల్పోయాడు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్విచక్ర వాహనంపై రోడ్డును దాటుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తూ బొలెరో వాహనం ఢీకొని ఓ వ్యక్తి కాలుని కోల్పోయిన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కత్తిపూడి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. రాపర్తి గ్రామానికి చెందిన వ్యక్తి వెన్నా తమ్మయ్యదొర కత్తిపూడి గ్రామంలో కుటుంబంతో అద్దెకు నివసిస్తున్నాడు. భార్య ఓ పనిని పురమాయించడంతో దానిని పూర్తి చేసుకుని తమ్మయ్యదొర తన భార్యతో సహా ద్విచక్ర వాహనంపై అద్దె ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కత్తిపూడి - రాజమహేంద్రవరం జాతీయ రహదారి కుడి పక్క ఉన్న హెచ్.పీ. పెట్రోల్ ఆయిల్ బంక్ వైపు నుంచి ఎడమ పక్కకు రోడ్డును దాటుతుండగా సరిగ్గా అదే సమయంలో రాజమహేంద్రవరం వైపు నుంచి తుని వైపు వెళుతున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తూ బలంగా ఢీకొట్టింది. దీంతో ఈ ప్రమాదంలో తమ్మయ్యదొర తన ఎడమకాలు గుత్తి వద్ద తెగిపడి వేరయి పోయింది. వెంటనే క్షతగాత్రుడిని శస్త్రచికిత్స, వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నవరం పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేయాల్సి ఉంది.

# తడిచేత్త, పొడి చెత్తపై ఆదిత్య విద్యార్థులకు అవగాహన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కనున్న ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. ఎ.వినూత్న ఆదిత్య మహిళా పీజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె.ఎన్. రెహమాన్ పూల బొకేతో ఆమెకి ఆహ్వానించారు. తడి చెత్త,పొడి చెత్త హానికరమైన,చెత్త వేరువేరుగా ఎలా వేయాలో ఒక సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల కు చెందిన రెండు వందల మంది ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. వాలంటీర్లకు ఏది తడిచేత్తో, ఏది పొడి చెత్తో, ఏది హానికరమైన చెత్తో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదిత్య ఎన్..ఎస్.ఎస్.పీ.వో మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి. ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో వాలంటీర్లకుచక్కని అవగాహన కలిగించి ఎన్నో విషయాలు తెలియజేశారు. అంతేకాకుండా నులిపురుగులు రాకుండా టాబ్లెట్ వేసుకుని, రక్తహీనత లేకుండా ఎలా ఉండాలో చెప్పారు. అంతేకాదు హోటల్స్ కు వెళ్ళినప్పుడు అనేకమంది ముట్టుకున్న మెనూ కార్డు తో,ఆర్డర్ చేసి మనం పరాన్న జీవులను ఆహ్వానించి రోగాలు తెచ్చుకుంటామని, చేతులు కడుక్కుని వచ్చి కూర్చున్న ప్పటికినీ ప్రయోజనం లేదని, ఆర్డర్ జారీ చేశాక చేతులు కడుక్కుని తినాలని ఈ సందర్భంగా జాగ్రత్తలు చెప్పారు.తదుపరి త్వరలో ఆనం కళా కేంద్రంలో జరుగనున్న ఒక శానిటరీ టీం నిర్వహించే బృహత్తర కార్యక్రమానికి ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లను ఆహ్వానించారు. వారిచే ఏ చెత్త ఎక్కడ వేయాలో, వారి గృహాలలోనూ, వీధులలోనూ తెలియని వారికి అవగాహన కలిగించాలని డా.వినూత్న ఈ సందర్భంగా చెప్పారు.ఆనం కళా కేంద్రంలో కూడా ఒక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని అచ్చట ఆదిత్య వాలంటీర్లతో అవగాహన కలిగించే కార్యక్రమం ఒకటి చేయదలచామని చెప్పారు . ఆమాటకు ఆనందిస్తూ అన్ని విషయాలను నేర్పే సమగ్రమైన కళాశాల ఆదిత్య అని, అందుకే తమ కళాశాలనే ఎవరైనా ఎంచుకుంటారని డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి ఈ సందర్భంగా చెప్పారు. తాము ఏ సామాజిక సేవా కార్యక్రమము సదస్సును ప్రారంభించి నా అది ఆదిత్య డిగ్రీ కళాశాల వాలంటీర్ల చేతనే ప్రారంభించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎలా



అవగాహన కలుగజేస్తున్నది వాలంటీర్లు. ప్రత్యక్షంగా ఆనం కళా కేంద్రంలో తెలియజేస్తారని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి తన ఇంటర్ షిప్ టీం లోనున్న ప్రతి ఒక్కరూ కారణమని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. ఐ ఈ.సి.టీం,ఆర్.ఎం.సి కి. చెందిన డి.లావణ్య, ఆర్.సతీష్, డి.నాగేంద్ర,బి.అజయ్ కుమార్, వి ప్రదీప్ ఐసి కన్సల్టెంట్( స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్)వారు మరియు శ్రీ షిరిడి సాయి జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్ షిప్.. వి.యామిని ఉష,సిహెచ్ కళ్యాణి వినయ,ఎన్.లిఖిత,ఆర్.ఎం.సి. కి చెందిన ఉపన్యాసాలు ఎంతో ఉపయోగకరంగా సాగాయి. ఈ కార్యక్రమానికి పోలుకొండ సాయి బేటి.విమల లు సహకరించారు. డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. పీ. ఓస్ టీం ప్రతిరోజు విభిన్నంగా కార్యక్రమాలు చేస్తున్నందుకు డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి ప్రిన్సిపాల్స్, ఎస్.కె.ఎన్.రెహమాన్,సిహెచ్ ఫణికుమార్, డి.రామకృష్ణ, ఎం.చంద్రశేఖర్,బి.శ్రీరామ్ లు తమ అభినందన తెలియజేశారు.

వైకాపా ఎమ్మెల్సీలు రెండు రోజుల

# సభా సమయాన్ని వృథా చేశారు : అనిత



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వంపై బురద చల్లా లనే తపన తప్ప ప్రజా సమస్యలపై చర్చించే ఆలోచన వైకాపా ఎమ్మెల్సీలకు లేదని ఏపీ హోంమంత్రి అనిత దుయ్య బట్టారు. బడ్జెట్ అంశాలపై చర్చించ కుండా అవాస్తవాలతో రెండు రోజుల సభా సమయాన్ని వృథా చేశారని మండిపడ్డారు. దేవుడితో రాజకీయాలు చేయడం వైకాపా సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.

అన్నీ తెలిసే నన్ను ఆడుకుంటున్నారుగా..

# మీకో నమస్కారం : వైకాపా ఎమ్మెల్యే

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అసెంబ్లీ ఆవరణలో తెదేపా ఎమ్మెల్యేలకు వైకాపా ఎమ్మెల్యే చంద్రశేఖర్ తారసపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను వైకాపా ఎమ్మెల్యే పలకరించారు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా చిట్‌చాట్ జరిగింది. బిల్ గేట్స్ స్థాయి తెలియకుండా విమర్శించే స్థాయికి మీ పార్టీ దిగజారిపోయిందని తెదేపా ఎమ్మెల్యేలు ఆయనను అడిగారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ లెక్కలు అడగకుండా.. ప్రెస్‌మీట్ పెట్టి బిల్‌గేట్స్ టీ, కాఫీ ఖర్చులంటూ నవ్వులపాలయ్యారుగా.. అని ఎంఎస్ రాజు ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే నన్ను ఆడుకుంటున్నారుగా... మీకో నమస్కారం అంటూ చంద్రశేఖర్ అక్కడి నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

# కులవర్ధన్ ఆత్మహత్య..

బాణసంచా కాల్చి మదనపల్లెలో సంబరాలు

**విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నిర్ధారించారు. దీంతో కులవర్ధన్ పాపం పండిందంటూ మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలో స్థానికులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నిందితుడిని చూసి భయపడేవాళ్లమని, అతడికి సరైన శిక్ష పడిందని స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# ఇమ్రాన్ హత్యకు నఖ్వీ కుట్ర

పాక్ మాజీ ప్రధాని సోదరీమణుల ఆరోపణ



**విశ్వం వాయిస్ న్యూస్ :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఆయనకు మెరుగైన వైద్యం అందించా లని పలువురు క్రికెట్ దిగ్గజాలు పాక్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ తోబుట్టువులు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్, పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ తమ సోదరుడి హత్యకు కుట్ర పన్నుతున్నారంటూ ఆరోపించారు. ఈ కుట్ర గురించి ఇటీవల ఇమ్రాన్ తమకు చెప్పారని పేర్కొన్నారు. "వారు నన్ను చంపుతారు. నన్ను చంపడానికి పథకం వేశారు" అని తమ సోదరుడితో జరిగిన సంభాషణను ఉజ్మా ఖాన్, అలీమాఖాన్ మీడియాకు వెల్లడించారు. "మోసిన్ మమ్మల్ని బెదిరిస్తున్నాడు. మా సోదరుడికి కానీ, మాకు కానీ ఏమైనా జరిగితే.. ఎవరినీ వదిలిపెట్టం" అని హెచ్చరించారు. జైలు గదిలో సుదీర్ఘకాలంగా ఒంటరిగా ఉంచడంతో ఇమ్రాన్ కంటిచూపు కోల్పోతున్నారని, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోందని పాక్ సుప్రీంకోర్టు నియమించిన న్యాయవాది పరిశీలనలో వెల్లడైన సంగతి తెలిసిందే. ఆయన కుడికన్ను చూపు 85% కోల్పోయినట్లు వార్తలు వచ్చాయి. వెంటనే ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందటే ఇదేనేమో..

# భార్యపై కోపంతో భర్త ఏం చేశాడంటే..



పల్నాడు జిల్లా దాచేపల్లిలో దారుణం చోటు చేసుకుంది. భార్య మీద ఉన్న కోపంతో ఓ వ్యక్తి తన అత్తపై పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. గమనించిన కుటుంబ సభ్యులు తీవ్ర కాలిన గాయాలతో అవస్థపడుతున్న బాధితురాలిని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్య మీద కోపంతో ఓ వ్యక్తి తన అత్తపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన పల్నాడు జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. దాచేపల్లికి చెందిన వాసం లక్ష్మి, శ్రీనుకు నలుగురు సంతానం. వీరి రెండో కుమార్తె లావణ్యను అదే గ్రామానికి చెందిన జక్కా రవి అనే వ్యక్తి ఇచ్చి కొన్నాళ్ల క్రితం వివాహం జరిపించారు. ఈ దంపతులకు ప్రస్తుతం ఇద్దరు పిల్లలున్నారు. వీరు రవి తల్లైన తన నానమ్మ వద్ద ఉండి చదువుకుంటున్నారు. అంతా బానే ఉందనుకున్న సమయంలో అనుమానం అనే భూతం భార్య భర్తల మధ్య చిచ్చు పెట్టింది. దీంతో గత కొన్ని రోజులుగా భార్యను అనుమానించడం స్టార్ట్ చేశాడు. ఇది భార్యభర్తల మధ్య తరుచూ గొడవలకు దారి తీసింది. ఈ క్రమంలోనే అనేక సార్లు వీరు పోలీసులను ఆశ్రయించారు. వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతన్న సమయంలోనే అత్త లక్ష్మిని వచ్చి తమ ఇంట్లో ఉండాలంటూ రవి ఒత్తిడి చేశాడు. లక్ష్మి భర్త శ్రీను దివ్యాంగుడు కావడంతో రవి ఆమెను తమ వద్దే ఉండాలంటూ పట్టుబట్టేవాడు. ఈ క్రమంలోనే రెండు నెలల క్రితం లక్ష్మి భర్త శ్రీను కాలం చేశాడు. అప్పటి నుండి రవి మరింతగా లక్ష్మిపై ఒత్తిడి తెచ్చాడు. అయితే లక్ష్మి మాత్రం అల్లుడింటికి వెళ్లడానికి నిరాకరించింది. మిగిలిన పిల్లలను ద్రుష్టిలో పెట్టుకొని రెండో అల్లుడు వద్దకు వెళ్లేందుకు ఆమె ఒప్పుకోలేదు. దీంతో ఆమెపై రవి కక్ష పెంచకున్నాడు. తాను ఎన్నిసార్లు చెప్పినా మాట వినకపోవడంతో ఎలాగైనా ఆమెను తన ఇంటికి తీసుకెళ్లాలని భావించాడు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి సమయంలో ఇంటి వద్ద అరుగుపై కూర్చొన్న అత్త వద్దకు వెళ్లి ఒక్కసారిగా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. గమనించిన స్థానికులు మంటలార్పి ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటన తర్వాత పోలీసుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రవిపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంపై స్థానికుల్లో కోపం కట్టలు తెంచుకుంది. దాచేపల్లిలో లక్ష్మితో సహా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. అల్లుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రవిపై కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

గురువారం, 19 ఫిబ్రవరి 2026

www.viswamvoice.com





# విభజన బిల్లుకి పుష్కర కాలం పూర్తయినా న్యాయం ఎక్కడ..?

**అయినా ఏ పార్టీ దీనిపై మాట్లాడక పాతే ఎలా -విభజన హామీలు అమలు చేయాలి**

**ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పందించి సుప్రీం కోర్టులో పోరాడాలి : మాజీ ఎంపీ ఉండవల్లి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లుకి పుష్కరకాలం పూర్తయిందని, అయినా సరే ఏ పార్టీ దీనిపై పార్లమెంట్ లో చర్చకు పెట్టడం లేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఈ అంశంపై సుప్రీం కోర్టులో తాను పిల్ వేశానని ఆయన గుర్తుచేసారు. స్థానిక ప్రకాశం నగర్ లోని ధర్మంచర హాలుపైన బుక్ బ్యాంకులో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉండవల్లి మాట్లాడుతూ విభజన బిల్లు అన్యాయంగా పార్లమెంట్ లో ఆమోదించి ఈవేళ్టి సరిగ్గా 12ఏళ్ళు అయిందన్నారు. గతంలో సీఎం గ ఉన్న చంద్రబాబుని కలిసినపుడు నా పిటిషన్ ని బలపరుస్తానాన్ని చెప్పారని, అలాగే హోటల్ ఐలాపురంలో పవన్ కళ్యాణ్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ అంశాన్ని తీసుకోవాలని చెప్పారని ఉండవల్లి గుర్తుచేశారు. ఆ సమావేశానికి తెలుగుదేశం మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నక్కా ఆనంద్ బాబు, అలాగే చెరుకూరి కుటుంబరావు, సిపిఐ నాయకులూ, ఐ ఏ ఎస్ అధికారులు అందరూ వచ్చి మద్దతిచ్చారని, జస్టిస్ చలమేశ్వర్ కూడా వచ్చి మాట్లాడారని ఆయన అన్నారు. తర్వాత ఎన్నికలు జరిగాక జగన్ రావడం, 2022నవంబరు 28న సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ, ఈకేసును ఇక మూసివేయాలని కోరినప్పటికీ ఆతర్వాత అంటే మూడేళ్ళ క్రితం 2023 ఫిబ్రవరి 23న న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విభజన వల్ల జరిగిన నష్టాలన్నీ వివరిస్తూ, తన వాదనను బలపరుస్తూ కౌంటర్ దాఖలు చేసిందని ఆయన ప్రస్తావించారు. కానీ ఆతర్వాత నుంచి న్యాయవాది అల్లంకి రమేష్ ని పెట్టి తానే స్వయంగా కోర్టుకి హాజరవుతున్నానని, కేసు మాత్రం తేలడం లేదని, ఈ బిల్లులో ఉల్లంఘనలు ఉండడంతో కోర్టు కూడా ఎటూ చెప్పలేక, కేసు కొట్టేయలేక వాయిదాల మీద వాయిదాలు వేస్తూనే ఉందని ఉండవల్లి వివరించారు. అయితే ప్రభుత్వం తరపున పెద్ద లాయర్ ని పెట్టి వాదిస్తే, ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో తనకు ఏదైతే వ్యక్తిగతంగా చెప్పారో దాన్ని నిలబెట్టుకోవాలని, విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని, ఉమ్మడి ఆస్తుల్లో రావాల్సినవి రాలేదని ఉండవల్లి పేర్కొన్నారు. అదనపు హామీలు అమలుచేస్తామన్న బిజెపి రాష్ట్ర విభజన తర్వాత నుంచి కేంద్రంలో అధికారంలో ఉందని, మధ్యలో ఐదేళ్లు విరామం మినహా రెండుసార్లు బిజెపితో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసే ఉన్నారని ఆయన ప్రస్తావించారు. ఇప్పటికైనా ఈ అంశంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఇద్దరికీ లేఖలు కూడా రాశానని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్ ని కలవడానికి మంత్రి దుర్గేష్ ద్వారా ప్రయత్నం కూడా చేశానని, మరి ఎందుకో పిలుపు రాలేదని ఆయన అన్నారు. జగన్ ఇచ్చిన దాని కన్నా అన్నీ ఎక్కువ ఇస్తున్నామని రోజూ పథకాల గురించి చెబుతున్నపుడు సుప్రీంకోర్టులో కూడా జగన్ వేసిన దానికి అదనంగా కొన్ని పాయింట్లు కలిపి అఫడవిట్ వేయాలని , లేదంటే ఈ అంశంపై మద్దతు లేదని అయినా స్పష్టం చేయాలనీ ఉండవల్లి కోరారు. నాకు క్రెడిట్ అక్కర్లేదని, మీరు పిటిషన్ వేసిన వెంటనే నేను మైనర్ అయిపోతానని, ప్రభుత్వ పిటిషన్ కి ఎక్కువ విలువ ఉంటుందని ఆయన అన్నారు. దయచేసి ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు. ఆంధ్రకు జరిగినంత అన్యాయం ఈ దేశంలో ఎప్పుడూ ఎవరికీ జరగలేదని ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లోనే చెప్పారని ఉండవల్లి గుర్తుచేస్తూ ఈ అంశాన్ని కూడా తన పిటిషన్ లో జోడించానని ఆయన అన్నారు. అందుచేత వాళ్ళు ఏమైనా ఫీలవుతారేమోనని భావించనవసరం లేదని ఆయన అన్నారు. వాళ్ళు చేసిన వ్యాఖ్యల ఆధారంగా పిటిషన్ వేస్తే ఇబ్బంది ఉండదని గ్రహించాలన్నారు. పార్లమెంట్ లో చేసిన విభజన చట్టంలోని హామీలు అమలు చేసే అధికారం కేంద్రానిదా రాష్ట్రానిదా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల కాశ్మీర్ అంశం వచ్చినపుడు దాంతో ఆంధ్రాను పోల్చవద్దని, ఆంధ్రకు అన్యాయం జరిగినప్పటికీ ఏమీ చేయలేమని కూడా కేంద్రం చెప్పిందని ఉండవల్లి ప్రస్తావించారు. ఎందుకంటే కాశ్మీర్ వాళ్ళు కోర్టులో పోరాడారని, మనవాళ్ళు ఎవరు వెళ్లారని ఆయన వాపోయారు. నేను ఎక్కడ సరిపోతాను అందుకే దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం తరపున పెద్ద లాయర్ పెట్టి వాదిస్తే, రాష్ట్రానికి మహోపకారం చేసినవారవుతారని ఆయన పేర్కొన్నారు. గతంలో కేసీఆర్, జగన్ మధ్య లోపాయికారి స్నేహం అయితే, ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ రెడ్డి లది అందరికీ తెలిసిన స్నేహమని ఉండవల్లి ప్రస్తావించారు. దాదాపు ఒక లక్షా 40వేల కోట్ల రూపాయల ఉమ్మడి ఆస్తుల్లో 52శాతం మనకు రావాల్సి ఉందని దాదాపు 80వేలకోట్ల వరకు మనకు రావాల్సి ఉందన్నారు. దీని గురించి ఇరు రాష్ట్రాల సీఎం లు కూర్చుని మాట్లాడుకోవాలని ఉండవల్లి సూచించారు. మన రాష్ట్రం చాలా ఇబ్బందుల్లో ఉందని, అందుకే వాటాలు రాబట్టుకోవాలన్నారు. రాష్ట్రికి అవి వస్తున్నాయి ఇవి వస్తున్నాయి అంటున్నారే తప్ప హెరిటేజ్ సంస్థ , భారతీ సిమెంట్స్ ఆఫీసులు ఇక్కడకు తరలించకుండా హైదరాబాద్ లోనే ఉంచారని ఆయన గుర్తుచేసారు.

**లడ్డూ అంశాన్ని రాజకీయం చేయొద్దు**

తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదని ఉండవల్లి అన్నారు. ఏదో ఒక రిపోర్టు ఆధారంగా చంద్రబాబు బహిరంగంగా పంది కొవ్వు, గొడ్డు కొవ్వు , ఫిష్ ఆయిల్ కలిసినట్లు చెప్పేశారని, తీరా సుప్రీం కోర్టులో సిట్ వేసిన చార్జిషీట్ లో ఇందులో కొవ్వే లేనపుడు ఇవి కలిశాయని కనిపెట్టడం కష్టం అని ఉంది. అలాగని కల్తీ అవ్వలేదని కూడా చెప్పలేదు. అసలు నెయ్యి లేదట, నెయ్యిలా తయారుచేశారట. దానికోసం ఏవేవి వాడారో మొత్తం 400పేజీల చార్జిషీట్ లో వివరంగా అన్నీ ఉన్నాయి. ఎప్పుడైతే ఇలా వచ్చిందో టాయిలెట్ క్లినింగ్ మెటీరియల్ వాడారని అంటున్నారు. అంత తొందరెందుకు. సుప్రీం కోర్టు వేసిన సిట్ కేసు నడుస్తోంది కదా అది నడవనివ్వండి అని ఆయన అన్నారు. లడ్డూ కల్తీకి కారకులపై చర్యలు చేపట్టాలని, అలాగే కల్తీ కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవన్నీ చేయండి అని ఆయన కోరారు. మంచి ఆఫీసర్ గ పేరొందిన అనిల్ సింఘాల్ ని బలిచేశారని వార్తలు వస్తున్నాయని ఏది ఏమైనా అన్నీ ఖచ్చితంగా జరగాలంటే రాజకీయజోక్యం తగ్గించాలని పలు ప్రశ్నలకు సమాధానంగా ఉండవల్లి వ్యాఖ్యానించారు.

**మంత్రి లోకేష్‌కి అభినందన...**

కర్నూలు కోవాబన్ వలీ అనే ముస్లింకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని ఉండవల్లి కొనియాడారు. సీఎం కుమారుడిగా, కాబోయే సీఎంగా ప్రచారం పొందుతున్న లోకేష్ ఈవిధంగా చేయడం వలన సంఘంలో మంచి పేరు వస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి పేర్కొన్నారు.

**కక్ష సాధింపు చర్యలు మంచిదికాదు....**

వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని.. వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకు కూడా నష్టమే జరుగుతుందని ఆయన అన్నారు. కొట్టడానికి వచ్చినవాళ్ళకు బెయిల్ ఇచ్చి, తిట్టినందుకు జైలులో పెట్టారని అంబటి రాంబాబు ఘటనపై ఆయన వ్యాఖ్యానించారు.

# కూటమి రాకతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదలే అందుకు నిదర్శనం**


**టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి దీపక్ - మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చిత్ర పటాలకు పాలాభిషేకం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) రాజమండ్రి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎస్. సాయిదీపక్ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని అందుకు కృతజ్ఞతలుగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పుష్కరాలరేవు వద్ద ఐటి విద్య శాఖా మంత్రి నారా లోకేష్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు సాయి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలిచేందుకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి విద్య పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నారా లోకేష్ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. విద్యను మధ్యలోనే నిలిపివేసిన అనేక మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలతో వారి విద్యను కొనసాగించవచ్చన్నారు. పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు, ప్రజా ప్రతిని ధులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కూనవరం గ్రామంలో**

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలోని కూనవరం గ్రామంలో చికిత్స అనంతరం స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫారసుతో మంజూరైన చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా పెనుగుల అభిమన్యుడుకు రూ.35,000/ ల ఉమ్మిడిశెట్టి దుర్గకు రూ.15,000/- లు,సంగిశెట్టి వెంకట లక్ష్మికి రూ.23,780/- లు,ఉమ్మిడిశెట్టి రవిశంకర్‌కు రూ. 28,684/లు, వేపురి లక్ష్మి కి రూ. 35,656/- లు,శ్రీరంగం నక్షత్ర దుర్గకు రూ. 20,688/-ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మండల వ్యాప్తంగా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

**మండలంలోని పది రెవెన్యూ కేంద్రాలలో గ్రామాల రైతు సేవా కేంద్రాలలో కార్యక్రమాలు**

**19 రైతు సేవా కేంద్రాలకు 67 కేజీల బ్రోమోడయోలోన్ రసాయనం ఉచిత సరఫరా**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలంలో గల పది రెవెన్యూ గ్రామాలలో బుధవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. రాయవరం మండలంలో వరి పొలాలు, పొలం దిమ్మలు అన్నిటికీ కలిపి 16,653 ఎకరాలకు మొత్తం 67 కేజీల బ్రోమోడయోలోన్ రసాయన మందును ప్రభుత్వం మండలంలోని 19 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రోమోడయోలోన్ రసాయన మందును, ఎలుకల నివారణకు ఉపయోగించే ఎర తయారీలో వాడవలసి ఉంటుందని, ఒక ఎకరానికి నాలుగు గ్రాములు చొప్పున వరి నూకలతో కలిపిన ఎరలో కలపాలన్నారు. 100 గ్రాముల విషపు ఎర తయారీలో 4 గ్రాములు బ్రోమోడయోలోన్ మందును 192 గ్రాముల నూకలు, 4 గ్రాములు నూనె కలిపి ప్రతీ ఎలుక బొరియ కు 200 గ్రాములు చొప్పున మిశ్రమాన్ని పొట్లాలుగా బొరియల వద్ద పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నీటి సంఘం అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు పాల్గొని సామూహిక ఎలుకల నివారణ లో భాగం కావాలని

**శాంతియుత వాతావరణంలో**

# రంజాన్ మాసం నిర్వహించాలి

**టౌన్ సిఐ సురేష్**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేటలోని నాలుగు మజీదుల్లో రంజాన్ మాసం ఉపవాసాలు శాంతియుత వాతావరం లో నిర్వహించుకోవాలని టౌన్ సి ఐ సురేష్ పేర్కొన్నారు. గురువారం నుండి పవిత్ర రంజాన్ మాసం ఆరంభం కానున్న నేపథ్యంలో పట్టణం లోని నాలుగు మజీదు బాధ్యులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ సురేష్ మాట్లాడుతూ రాత్రి సమయం లో ప్రార్థనలకు వచ్చే వారు మోటర్ సైకిళ్ల పై ముగ్గురు వెళ్లకూడదన్నారు. ఆయా మజీదుల వద్ద వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. కలువపువ్వు సెంటర్ జామియా మస్జిద్, విజయ లక్ష్మీ నగర్ అక్సా మస్జిద్ లలో సీసీ కెమెరాలు ఉన్నాయని మిగిలిన మజీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జామియా మజిద్ అధ్యక్షులు ఎండి అతవుర్ రెహమాన్ అల్తాఫ్ మాట్లాడుతూ మండపేట లో అన్ని మతాలు కలిసి అన్యోన్యంగా పండుగలు నిర్వహిస్తారని చెప్పారు. పోలీస్ శాఖ నియమాలను పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైదల్లి పేట లోని హజరత్ హంజా మస్జిద్ బాధ్యులు ఎస్ హుస్సేన్, గాంధీనగర్ అల్ అమీనా మస్జిద్ బాధ్యులు షేక్ గౌస్, విజయలక్ష్మి నగర్ లోని అక్సా మస్జిద్ బాధ్యులు షేక్ మౌలాలి, మండపేట టౌన్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ధైర్యముతో పరీక్షలు రాయాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి ప్రకాష్ నగరంలో గల ప్రభుత్వ గిరిజన కాలేజీ బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్ఐసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి సమతం గన్నేయ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అన్నదిజీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనది..గనుక బాలికలు రాబోవు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ధైర్యముగా పరీక్షలను రాయవలసిందిగా కోరినారు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయిచున్నటువంటి బాలికలకు ఎగ్జామ్ మెటీరియల్ అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల నాయకులు డి.వి. కిషోర్, ఎల్వీ శ్రీనివాస్,ఎం లాజరు, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్,కోరుకొండ చిరంజీవి బరుకుల రత్నం, జంగం సుబ్బారావు , సిహెచ్ భాస్కర్,డి. సందీప్, రాజేష్ కిరణ్,దుర్గ ప్రసాదు, మరియు, హాస్టల్ అధికారిని దేవి త్రివేది.శ్రీదేవి, సత్యవతి. మరియు కళాశాల బాలికలు పాల్గొన్నారు.

# పన్నుల చెల్లింపుకు మొబైల్ కౌంటర్ ఏర్పాటు

**పురప్రజలు సద్వినియోగించుకోండి : కమిషనర్ తూబాటి వెంకట రంగారావు**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్నులు పూర్తిస్థాయిలో వసూలు చేసి రికార్డు సృష్టించేందుకు కమిషనర్ టీవీ రంగారావు ప్రచార వాహనం ద్వారా పన్నులు చెల్లింపుల కోసం మొబైల్ కౌంటర్ ఏర్పాటు చేశారు. మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో ప్రతిరోజు ఇళ్ళ వద్దనే ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, కుళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లకు సంబంధించి పన్నులు చెల్లించేందుకు మొబైల్ కౌంటర్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఆర్ ఓ మాచిరాజు రవి, ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబుల నేతృత్వంలో ఈ ప్రచారం జిప్ లో వార్డుల్లో ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్థి పన్నులు వారి ఇంటి వద్దనే చెల్లించేందుకు వీలుగా ప్రచార వాహనంలో ప్రత్యేక మొబైల్ కౌంటర్ అందుబాటులో ఉంటుందని ఈ కౌంటర్ ద్వారా ఆస్తి పన్నులు చెల్లింపు అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది నిరసన



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా మండలంలో రఘుదేవపురం గ్రామంలో డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా సీతానగరం మండలంలో ఉన్న 11 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేయుచున్న సిబ్బంది నిరసనకు దిగారు. ఈ సందర్భంగా నిరసన కారులు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి 2019 సంవత్సరం తరువాత నియామకాలు పొందిన వారిని పర్మినెంట్ చేయాలని కోరుతున్నామని అన్నారు. అలాగే ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి 62 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచాలని కోరుతున్నామని అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల 36 జీవో ప్రకారం ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారికి జీతాలు పెంచాలని,స్టేట్ గవర్నమెంట్ పే స్కేల్ ను అందించాలని,ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వం అందించే పే స్కేల్ ను 5 లక్షల వరకు పెంచాలని కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజానగరం సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గళం




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరోసారి తన నియోజకవర్గ పట్ల ఉన్న అంకితభావం, బాధ్యతలను తన మాటల ద్వారా రుజువు చేశారు. బుధవారం రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో రాజానగరం సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడారు. ముందుగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, దాంట్లో వివిధ వర్గాలకు కేటాయించిన కేటాయింపులు సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేసేలా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం రాజానగరం నియోజకవర్గ సమస్యలపై ప్రసంగించారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో పుంత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు డ్రైన్లు, పుంత రోడ్లను పూర్తి చేయడం వల్ల మేలు జరుగుతుందన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇంకా 34 కోట్ల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం పురుషోత్తపట్నం రైతులకు ఆ నష్టపరిహారాన్ని మంజూరు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కాపవరం నుంచి ముగ్గళ్ళ,చిన్న కొండేపూడి నుంచి చీపురుపల్లి రోడ్లను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాలతో పాటు పక్కనే ఉన్న గోకవరం మండలాల ప్రజలకు తాగునీటిని అందిస్తున్న సత్యసాయి డ్రింకింగ్ వాటర్ పథకానికి గోదావరి జలాలను అందించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ విన్నవించారు.

# ప్రజల మన్ననలు పొందేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు

**సాంకేతిక పరిజ్ఞానంతో శాంతి భద్రతల పరిరక్షణ**

**పోలీస్ స్టేషన్‌లు సందర్శించిన తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రత పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ వ్యవస్థ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అయిన తర్వాత తొలి సారిగా ఎస్పీ నరసింహ కిషోర్ ఇక్కడికి విచ్చేశారు. తొలుత మండపేట మండలం లోని ఇప్పనపాడు పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. అక్కడి నుండి మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ కు విచ్చేశారు. టౌన్, రూరల్ సి ఐ లు సురేష్, దొరరాజు లు ఆయనకు స్వాగతం పలికారు. ఎస్పీ నరసింహ కిషోర్ వెంట రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి విద్య ఉన్నారు. ఈ సందర్భంగా మీడియా తో ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ జిల్లా లో గతంలో నేరస్తులు వలస వచ్చి ఇక్కడ నేరాలకు, చోరీలకు పాల్పడేవారన్నారు. దీనిపై గట్టి నిఘా ఉంచామన్నారు. చోరీలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా స్నేహపూరిత పోలీసింగ్ వ్యవస్థ ను పరిచయం చేస్తున్నామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా పోలీసుల వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేలా ఫ్రెండ్లీ పోలీస్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం డీఎస్పీ బి విద్య వారంలో మూడు రోజులు మండపేట సర్కిల్, మరో మూడు రోజులు అనపర్తి సర్కిల్ లో అందుబాటులో ఉంటారని చెప్పారు. పోలీస్ స్టేషన్ ను పరిశించారు. ఇక్కడ నుండి అంగర పోలీస్ స్టేషన్ కు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టౌన్,సర్కిల్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్లు,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకప్పుడు నగల షాపులో సేల్స్ గర్ల్..

## ఇప్పుడు టాలీవుడ్ ఫేమస్ నటి.. పవన్ కల్యాణ్‌కు వీరాభిమాని




అత్తింట్లో ఒప్పుకోరన్న కారణంతో సినిమా ఇండస్ట్రీకి దూరమైంది. కానీ ఆర్థిక సమస్యలు తలెత్తడంతో భర్తతో పాటు తను కూడా జాబ్ చేయాల్సి వచ్చింది. ఇక్కడే హైదరాబాద్ లోని పంజాగుట్ట సర్కిల్ లో ఓ ఆభరణాల దుకాణంలో సేల్స్ గర్ల్ గా చేరింది. కానీ.. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో స్టార్ సెలబ్రిటీలుగా వెలుగొందుతోన్న వారిలో చాలా మంది ఒకప్పుడు ఎన్నో ఇబ్బందులు పడిన వారే. పొట్ట కూటి కోసం చిన్న చితకా ఉద్యోగాలు, పనులు చేసిన వారే. ఈ టాలీవుడ్ స్టార్ యాంకర్ కమ్ నటి కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతుంది. చాలా మంది నటిగా గుర్తింపు తెచ్చుకుందామని హైదరాబాద్ వచ్చింది. హాస్టల్ లో ఉండి యాక్టింగ్ నేర్చుకుంది. స్నేహితులు, సన్నిహితుల సహకారంతో సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకుంది. కానీ మధ్యలో అత్తింటి వారు ఒప్పుకోరన్న కారణంతో ఇండస్ట్రీకి దూరమైంది. కొద్దిగా గ్యాప్ తీసుకుని మళ్లీ యాంకర్ గా కెరీర్ ప్రారంభించింది. ఆపై బిగ్ బాస్ లోనూ సత్తా చాటింది. ఇప్పుడు స్టార్ యాంకర్ గానూ, నటిగానూ మెప్పిస్తోన్న ఆ అందాల తార మరెవరో కాదు స్రవంతి చొక్కారపు. సుహాస్ నటించిన హే బలవంత్ సినిమాలో ఒక కీలక పాత్ర పోషించిందీ ముద్దుగుమ్మ. ఈ క్రమంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ బ్యూటీ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ కు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది. 'నేను ఆరో తరగతి నుంచే మెహందీ పెట్టేదాన్ని. బ్యూటీ పార్లర్ తో టై అప్ అయి మెహందీ పని చేసి డబ్బులు సంపాదించేదాన్ని. యాక్టర్ అవుదామని ఇండస్ట్రీలోకి వచ్చాను. దిల్‌షుక్ నగర్ లో హాస్టల్ లో ఉండి యాక్టింగ్ నేర్చుకుంటున్నా. నా హాస్టల్ ఫ్రెండ్ ఒక అమ్మాయికి షూటింగ్ లో తెలిసిన వాళ్లు ఉన్నారని రాజశేఖర్ మహంకాళి సినిమా షూటింగ్ కి తీసుకెళ్లింది. నేను ఊరికే హీరోతో ఫోటో దిగి వచ్చేద్దాం అనుకోని బాగా రెడీ అయి వెళ్లాను. అయితే ఆ రోజు షూట్ లో ఒక అమ్మాయి రాలేదు. నన్ను చూసి ఆ అమ్మాయి ప్లేస్ లో యాక్టింగ్ చేస్తావా అని అడగటంతో మనం అందుకేగా వచ్చింది అని ఓకే చెప్పా. సుమారు 12 రోజులు ఆ సినిమాకు పనిచేశా. అందులో జర్నలిస్ట్ క్యారెక్టర్ లోఅక్కడక్కడా కనిపిస్తా. డైలీ 3000 ఇచ్చేవాళ్ళు. ఆ డబ్బులతో మా అమ్మకు పట్టుచీర కొనిచ్చా'.

# అనుపమ పరమేశ్వరన్ జోరు..

## పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్..!

అనుపమ పరమేశ్వరన్.. తెలుగు కుర్రాళ్ల కలల రాకుమారి. టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళం, మలయాళం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ రోజు బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనుపమ పరమేశ్వరన్ కెరీర్ పరంగా దూసుకుపోతోంది. వరుస విజయాలతో జోరు పెంచిన ఈ బ్యూటీ.. ఫిబ్రవరి 18న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చింది. Ess Kay Gee ఎంటర్టైన్మెంట్, బెంచ్‌మార్క్ స్టో రీటెల్లర్స్ బ్యానర్లపై వస్తున్న ప్యాన్ ఇండియన్ సినిమాలో హీరోయిన్‌గా ఎంపికైంది అనుపమ. ఈ కొత్త ప్రాజెక్ట్‌తో అనుపమ తన సినిమాల వేగం మరింత పెంచిందని చెప్పొచ్చు. ఒక ఇంటెన్స్ సైకాలజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఆర్జే షాన్ దర్శకత్వం వహిస్తున్నారు. విశేషం ఏమిటంటే.. గతంలో అనుపమ, షాన్ కాంబినేషన్‌లో వచ్చిన ఓ షార్ట్ ఫిల్మ్‌కు డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై అద్భుతమైన ఆదరణ లభించింది. ఇప్పుడు ఆ విజయవంతమైన జోడీ వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమైంది. ఈ సినిమాను ప్రముఖ స్టూడియో భాగస్వామ్యంతో శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా షూటింగ్ మే నెలలో ప్రారంభం కానుంది. సినిమా టైటిల్ ఇంకా ఖరారు కాలేదు, కానీ త్వరలోనే దీనిపై క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. అనుపమ బర్త్‌డే సందర్భంగా చిత్ర యూనిట్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ ప్రాజెక్ట్ వివరాలను అధికారికంగా వెల్లడించింది. డిజిటల్ హిట్ తర్వాత బిగ్ స్క్రీన్‌పై ఈ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుందని చిత్ర బృందం చాలా నమ్మకంగా ఉంది. నిర్మాణ సంస్థల విషయానికొస్తే.. ఇటీవల జటాధర వంటి చిత్రాన్ని నిర్మించిన ఎస్కేజీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాతో తమ ప్రొడక్షన్ స్కేల్‌ను మరింత పెంచుకుంటోంది. ముఖ్యంగా నిర్మాత ప్రేరణ అరోరాకు బాలీవుడ్‌లో మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. గతంలో ఆమె రుస్తుం, టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సినిమాలు అందించారు. అలాంటి అనుభవం ఉన్న నిర్మాతలు ఈ ప్రాజెక్టులో భాగం కావడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక అనుపమ ట్రాక్ రికార్డ్ చూస్తే.. ప్రేమమ్ మొదలుకొని కార్తికేయ 2, రాక్షసుడు, టిల్లు స్క్వేర్ వరకు చాలా విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతూ, చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది. ఈ సినిమాతో పాటు క్రేజీ కళ్యాణం అనే మరో సినిమా కూడా చేస్తుంది అనుపమ పరమేశ్వరన్. కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ వైవిధ్యం చూపిస్తోంది. ఈ కొత్త థ్రిల్లర్ సినిమాతో అనుపమ మరోసారి తన నట విశ్వరూపాన్ని చూపిస్తుందని.. బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.



క్రీడా వాయిస్

### ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో

# ఈషాన్ కిషన్ సంచలనం..

## టాప్-10లో నలుగురు భారతీయులు



టీ20 వరల్డ్ కప్ 2026 ఉత్కంఠగా సాగుతున్న వేళ, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ తాజా జాబితాలో భారత ఆటగాళ్లు తమ ఆధిపత్యాన్ని చాటారు. ముఖ్యంగా టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఈషాన్ కిషన్ ఏకంగా 17 స్థానాలను ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. పాకిస్థాన్‌పై ఆడిన మెరుపు ఇన్నింగ్స్ ఈషాన్ కిషన్‌కు భారీగా కలిసి రావడంతో అతను 8వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. మరోవైపు వరల్డ్ కప్‌లో వరుస డకౌట్లతో ఇబ్బంది పడుతున్న అభిషేక్ శర్మ తన నంబర్ 1 స్థానాన్ని కాపాడుకోవడం విశేషం. 891 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిలిప్ సాల్ట్ రెండో స్థానంలో ఉన్నారు.బ్యాటింగ్ విభాగంలో ఇతర భారత ఆటగాళ్లు కూడా మెరిశారు. తిలక్ వర్మ 4వ స్థానంలో, సూర్యకుమార్ యాదవ్ 6వ స్థానంలో కొనసాగుతున్నారు. శ్రీలంక బ్యాటర్ పతుమ్ నిస్సంక ఆస్ట్రేలియాపై సెంచరీతో మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 3వ ర్యాంకుకు చేరుకున్నారు. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ రెండు స్థానాలు దిగజారి 5వ స్థానానికి పడిపోయారు. ఇలా టాప్-10లో నలుగురు భారతీయులు ఉండటం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తోంది. బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే.. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన నంబర్ 1 స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. అఫ్గానిస్థాన్ స్టార్ రషీద్ ఖాన్ ఒక స్థానం మెరుగుపరుచుకుని 2వ స్థానానికి చేరుకోగా, అబ్రార్ అహ్మద్ మూడో స్థానంలో ఉన్నారు. జింబాబ్వే బౌలర్ బ్రాడ్ ఇవాన్స్ ఏకంగా 10 స్థానాలు ఎగబాకి 5వ ర్యాంకును సొంతం చేసుకోవడం ఈ ర్యాంకింగ్స్‌లో అతిపెద్ద సంచలనంగా మారింది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా 8వ స్థానంలో, ముస్తాఫిజుర్ రెహమాన్ 9వ స్థానంలో నిలిచారు. ఆల్‌రౌండర్ల విభాగంలో కూడా భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పాకిస్థాన్ యువ సెన్సేషన్ సామ్ అయూబ్ నంబర్ 1 స్థానానికి చేరుకుని జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాను వెనక్కి నెట్టేశాడు. భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మూడవ స్థానంలో కొనసాగుతున్నాడు. నేపాల్ ఆటగాడు దీపేంద్ర సింగ్ ఐరీ 4వ స్థానానికి చేరుకుని సరికొత్త చరిత్ర సృష్టించగా, అఫ్గానిస్థాన్‌కు చెందిన అజ్మతుల్లా ఒమర్జాయ్ ఐదో స్థానంలో నిలిచారు. మొత్తానికి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారతీయులే అగ్రస్థానంలో ఉండటం విశేషం.

# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా..

## రోహిత్ రికార్డుపై హార్దిక్ కన్ను



టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ స్టేజ్ చివరి అంకానికి చేరుకుంది. ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచి, సూపర్-8 బెర్తును ఖరారు చేసుకున్న టీమిండియా.. బుధవారం తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ స్టేజ్ చివరి అంకానికి చేరుకుంది. ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచి, సూపర్-8 బెర్తును ఖరారు చేసుకున్న టీమిండియా.. బుధవారం తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. సూపర్-8లో సౌతాఫ్రికా వంటి బలమైన జట్టుతో తలపడనున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను భారత్ ఒక ప్రాక్టీస్ సెషన్‌లా భావిస్తోంది. మరోవైపు ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన నెదర్లాండ్స్.. పటిష్టమైన భారత్‌ను ఓడించి గౌరవప్రదంగా ఇంటికి వెళ్లాలని చూస్తోంది. ఈ మ్యాచ్ ముఖ్యంగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మకు చావోరేవో లాంటిది. ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్, అమెరికా వంటి జట్లతో జరిగిన కీలక పోరుల్లో అభిషేక్ కనీసం ఖాతా తెరవకుండానే (డకౌట్) పెవిలియన్ చేరాడు. సూపర్-8లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే నెదర్లాండ్స్‌పై భారీ స్కోరు సాధించడం అతనికి ఎంతో ముఖ్యం. అహ్మదాబాద్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి, అభిషేక్ తన పాత ఫామ్‌ను అందిపుచ్చుకుంటాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఫీల్డింగ్‌లో ఒక అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. టీ20ల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన భారతీయుడిగా రోహిత్ శర్మ (65 క్యాచ్‌లు) పేరిట ఉన్న రికార్డును అధిగమించేందుకు హార్దిక్ (63 క్యాచ్‌లు)కు మరో మూడు క్యాచ్‌లు మాత్రమే అవసరం. చరిత్ర పరంగా చూస్తే భారత్ నెదర్లాండ్స్ జట్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు నాలుగు సార్లు తలపడగా.. ఆ నాలుగు సార్లూ టీమిండియానే విజయం వరించింది. 100 శాతం విన్నింగ్ రికార్డుతో ఉన్న భారత్, ఈ మ్యాచ్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ స్టేడియంలో భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉన్నందున, అభిమానులకు పరుగుల విందు ఖాయమనిపిస్తోంది. సూపర్-8 రౌండ్‌కు వెళ్లే ముందు భారత్ తన విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.

**ఇండియా:** ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

**నెదర్లాండ్స్:** మైఖేల్ లెవిట్, మాక్స్ ఓ డౌడ్, బాస్ డి లీడే, కాలిన్ అకెర్మాన్, స్కాట్ ఎడ్వర్డ్స్ (వికెట్ కీపర్), జాక్ లియాన్-కాచెట్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వే, లోగాన్ వాన్ బీక్, ఆర్యన్ దత్, కైల్ క్లీన్, నోహ్ క్రాస్

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com